



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 307 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 13 జూలై 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 307 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 13 JULY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## పోలీసు రాజ్యమా?..
## బాబు నియంతృత్వ రాజ్యమా?

- రాష్ట్రంలో జరుగుతున్న అణచివేతలపై వైయస్ జగన్ ఆగ్రహం
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోంది
- పోలీసులతో అధికార దుర్వినియోగం చేయిస్తూ అసమ్మతి గళాలను నులిమేస్తున్నారు
- వేధింపులు ఎదురైనా సరే ప్రజల సమస్యలపై పోరాడుతూనే ఉంటాం
- వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ ట్వీట్


ఎక్స్ వేదికగా వైయస్ జగన్..

**పెన్ పవర్ డెస్క్:**చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అణచివేతలపై వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రశ్నించే గొంతులను నులిమేస్తున్నారంటూ శనివారం తన ఎక్స్ ఖాతాలో ఆయన ఓ పోస్ట్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం, నిరసనలు తెలియజేడం, సమావేశాలు నిర్వహించుకోవడం.. బలమైన పునాదులు. అలాంటిది పునాదులను ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం నాశనం చేసే ప్రయత్నంలో ఉందని వైయస్ జగన్ మోహన్‌రెడ్డి మండిపడ్డారు. పోలీసులు, మీడియా యంత్రాంగాలను ఉపయోగించి ప్రశ్నించే గొంతులను చంద్రబాబు ప్రభుత్వం నొక్కేసే ప్రయత్నం చేస్తోంది. ప్రశ్నించడానికి, నిరసన తెలపడానికి, సమావేశం కావడానికి ఉన్న హక్కులు ప్రజాస్వామ్యానికి పునాదులు. ఇవి ప్రజలకు తమ సమస్యలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి, ప్రభుత్వాలకు తమ బాధ్యతను గుర్తు చేయడానికి ఉన్నాయి. అయితే ఏపీలో అలాంటి వాటిని చంద్రబాబు ప్రభుత్వం కఠినంగా అణచివేస్తోంది.
ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని ప్రభుత్వం నుండి సమాధానం కోరుకునే అవకాశం ఉండాలి
అయితే ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులు భంగం కలుగుతోంది
చంద్రబాబు నిరంకుశ పాలనలో అడ్డగోలుగా అణచివేయపడుతోంది
పోలీసులతో అధికార దుర్వినియోగం చేయిస్తూ అసమ్మతి గళాలను నులిమేస్తున్నారు
పోలీసు రాజ్యమా? నియంతృత్వ రాజ్యమా? అన్నట్టుగా మారింది
చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా.. అణచివేతలు, అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోంది
ఇది ప్రజాస్వామ్యం మీద జరుగుతున్న దాడి
ప్రతిపక్షం, ప్రజలు, నిరసనకారుల గొంతును రాష్ట్రంలో నులుమేస్తున్నారు
పోలీసు వ్యవస్థను అడ్డంపెట్టుకుని నియంతృత్వ పాలనతో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ప్రజలు, ప్రతిపక్షం చట్టబద్ధమైన సమస్యలను లేవనెత్తిన ప్రతిసారీ..

వివరాలు 2లో..

## రాష్ట్రంలో కల్తీ మద్యం చావులకు
## చంద్రబాబే కారణం

- మండిపడ్డ మాజీ మంత్రి మేరుగు నాగార్జున
- తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు మేరుగు నాగార్జున
- డిస్టిలరీల నిర్వాహకులంతా టీడీపీ వారే
- మద్యం తయారీకి యథేచ్ఛగా స్పిరిట్ వాడకం
- కల్తీ మద్యాన్ని బ్రాండెడ్ మద్యంగా విక్రయం
- ప్రతి మూడు బాటిల్స్‌లో ఒక బాటిల్ కల్తీ మద్యమే
- టీడీపీ నాయకుల ధన దాహానికి అమాయకుల ప్రాణాలు బలి
- మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రంలో కల్తీ మద్యం సిండికేట్లను తెరవెనుక నడిపిస్తున్న సీఎం చంద్రబాబు ధనదాహానికి అనేక మంది అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయని వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చెందిన వారి గుప్పిట్లోనే మద్యం తయారీ డిస్టిలరీలు ఉన్నాయని, వాటి ద్వారా కల్తీ మద్యంను రాష్ట్రంలో ఏరులై పారిస్తున్నారని అన్నారు. ఏపీలో విక్రయిస్తున్న ప్రతి మూడు బాటిళ్ళలో ఒక బాటిల్ కల్తీ మద్యంగా ఉందంటేనే ఈ రాష్ట్రంలో నారా వారి కల్తీ సారా ఎంతగా చెలామణి అవుతుందో అర్థం చేసుకోవచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...

**కల్తీ మద్యం దందా వెనుక టీడీపీ కీలక నేతలు**

రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది.

వివరాలు 2లో..

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు రెండ్రోజుల పర్యటన
- కేంద్రమంత్రులతో భేటీలు
- రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ
- ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు

వివరాలు 2లో..

## "చీకట్లో" వ్యాఖ్యల ఫలితం... పేర్ని నానిపై కేసు నమోదు



- చిక్కుల్లో పడిన వైసీపీ నేత పేర్ని నాని
- టీడీపీ నేత కనపర్తి శ్రీనివాసరావు ఫిర్యాదుతో అవనిగడ్డలో కేసు నమోదు
- వైసీపీ సమావేశాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని
- రెచ్చగొట్టేలా ఉన్నాయంటున్న టీడీపీ నేతలు

**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని చిక్కుల్లో పడ్డారు. ఆయనపై అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పామర్రు, అవనిగడ్డ నియోజ కవర్గాల్లో జరిగిన వైసీపీ సమావేశాల్లో ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఈ కేసుకు కారణం. టీడీపీ నేత

వివరాలు 2లో..

## కుర్చీ దొరకడం అంత ఈజీ కాదు..



- కుర్చీ కోసం మేం ఆరాటపడుతుంటే మీరేమో కుర్చీ దొరికినా కూర్చోవట్లేదు
- బెంగళూరు అడ్వొకేట్ల సమావేశంలో డీకే వ్యాఖ్యలు
- సీఎం కుర్చీ వివాదం నేపథ్యంలో వైరల్‌గా మారిన కామెంట్స్

వివరాలు 2లో..

## విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు



- హైదరాబాదులోని నల్సార్ లా యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవం
- ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్
- విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ మాత్రమేనని వెల్లడి
- భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని ఉద్ఘాటన

**పెన్ పవర్ డెస్క్:** హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్స వం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో న్యాయరంగంలోకి ప్రవేశిస్తున్న యువ న్యాయవాదులకు మరియు విద్యార్థులకు కీలక సలహాలు ఇచ్చారు. విదేశీ డిగ్రీల కోసం

వివరాలు 2లో..

## నా కుమారుడు అమెరికా ప్రెసిడెంట్ కావాలనేది నా కోరిక

- తన కుమారుడు అమెరికాలో పుట్టి పెరిగాడన్న పాల్
- మస్క్ తో కలిసి పనిచేసే అవకాశాలున్నాయని వ్యాఖ్య
- నర్సు నిమిష ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని విన్నపం



**పెన్ పవర్ డెస్క్:**అమెరికాను కాపాడేందుకు మూడో పార్టీ కావాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. మస్క్ తో కలిసి పనిచేసే అవకాశాలున్నాయని చెప్పారు.

వివరాలు 2లో..

## అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు

- వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన
- సీఓఏ అధికారులను కలిశానని షర్మిల వెల్లడి
- సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతామని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

## జగన్ మనసులోని మాటలనే పేర్ని నాని, ప్రసన్న మాట్లాడుతున్నారు

- జగన్ ను ప్రజలు లేవకుండా చేశారన్న దేవినేని ఉమ
- సింగయ్య భార్యను బెదిరించి తప్పుడు ప్రకటన ఇప్పించారని మండిపాటు
- విజయసాయి భగవద్గీత శ్లోకాలు వల్లిస్తున్నారని ఎద్దేవా



**పెన్ పవర్ డెస్క్:**151 సీట్లు గెలిచామనే మదంతో జగన్ ఇష్టానుసారం వ్యవహ రించారని... దీంతో 11 సీట్లతో ప్రజలు ఆయనను లేవకుండా చేశారని టీడీపీ నేత దేవినేని ఉమ ఎద్దేవా చేశారు. చీకట్లో కన్నుకొట్టే తప్పుడు పనులు చేయడం వల్లే ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు.

వివరాలు 2లో..

## శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ



- ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామన్న ఆనం
- 160 ఆలయాల్లో భక్తుల దర్శనాన్ని సులభతరం చేశామని వెల్లడి
- నాణ్యమైన ప్రసాదాలను అందిస్తున్నామన్న మంత్రి

వివరాలు 2లో..

## సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

- లిక్కర్ స్కామ్ కేసులో నేడు విచారణకు హాజరుకావాల్సిన విజయసాయి
- ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయంటూ సిట్ కు సమాచారం పంపిన వైనం
- విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానన్న విజయసాయి



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు మాజీ రా జ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొ ట్టారు. ఈ ఉదయం 10 గంటలకు సిట్ ముందు విచారణకు విజయసాయి హాజరు కావాల్సి ఉంది. అయితే, ఈరోజు విచారణకు తాను హాజరుకా లేనని సిట్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పత్తాలేకుండా పోయారే

వైసీపీ నేత ఆదిమూలపు సురేష్ ను ఎక్కడైనా చూశారా? కనిపించారా? ఏమయిపోయారు? పార్టీ అధికారం నుంచి వైదొలగిన తర్వాత ఈయన గారు ఎటు వెళ్లారో తెలియడం లేదు పార్టీకి కూడా అందుబాటులో లేకుండా పోయారు. వైసీపీ హయాంలో పూర్తి కాలం మంత్రిగా పనిచేసినా అధికారం కోల్పోయిన తర్వాత మాత్రం కనిపించకుండా పోవడం క్యాడర్ లో కూడా ఒకింత అసహనం పెరిగిపోయింది. ఆదిమూలపు సురేష్ వరసగా మూడు నియోజకవర్గాల్లో పోటీ చేసి మరో రికార్డును సొంతం చేసుకున్నారు. ఆదిమూలపు సురేష్ దక్షిణ మధ్య రైల్వేలో ఐఆర్ఎస్ అధికారిగా పనిచేశారు. తర్వాత వీఆర్ఎస్ తీసుకుని రాజకీయాల్లోకి వచ్చారు. 2009 లో కాంగ్రెస్ తరుపున యర్రగొండపాలెం నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

**మూడు సార్లు గెలిచినా...**

అనంతరం ఆదిమూలపు సురేషన్ వైసీపీలో చేరి జగన్ వెంట నడిచారు. జగన్ 2014 ఎన్నికల్లో ఆదిమూలపు సురేష్ ను సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయించారు. అప్పుడు అధికారంలోకి రాలేదు. 23 మంది ఎమ్మెల్యేలు పార్టీని వీడి వెళ్లినప్పటికీ ఆదిమూలపు సురేష్ మాత్రం జగన్ చేతిని వదలలేదు. అదే సురేష్ కు బలంగా మారింది. 2019 ఎన్నికలకు వచ్చేసరికి సంతనూతలపాడు నుంచి ఆదిమూలపు సురేష్ ను మళ్లీ యర్రగొండపాలెంకు జగన్ షిఫ్ట్ చేశారు. సంతనూతలపాడులో గెలిచే అవకాశాలు లేవని సర్వే నివేదికలు రావడంతో ఆదిమూలపు సురేష్ ను తిరిగి యర్రగొండపాలెంకు పంపారు. అక్కడి నుంచి విజయం సాధించారు. జగన్ తొలి కేబినెట్ లో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. రెండున్నరేళ్ల తర్వాత జరిగిన మంత్రివర్గ విస్తరణలో ఆదిమూలపు సురేష్ ను జగన్ కేబినెట్ లో కొనసాగించారు. అయితే ఈసారి విద్యాశాఖ కాకుండా మున్సిపల్ శాఖకు మార్చారు.

**అధినాయకత్వం తలంటడంతో...**

తన సొంత జిల్లా అయిన కడపకు ఆయనను ఇన్‌ఛార్జి మంత్రిగానూ జగన్ నియమించారు. అలా ఆదిమూలపు సురేష్ కు జగన్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. అయితే 2024 ఎన్నికల్లో పోటీ చేసిన కొండపి నియోజకరవ్గానికి ఆదిమూలపు సురేష్ ఇష్టం లేకుండానే వెళ్లారు. అక్కడ ఓటమి పాలు కావడంతో అక్కడ క్యాడర్ కు కూడా అందుబాటులో లేరు. ఇక 2024 ఎన్నికల్లో యర్రగొండపాలెం నుంచి తాటిపర్తి చంద్రశేఖర్ వైసీపీ నుంచి గెలవడంతో అక్కడకు కూడా వెళ్లే పరిస్థితి లేదు. కానీ తనకు ఇష్టమైన యర్రగొండ పాలెంలో ఆదిమూలపు సురేష్ వేలు పెడుతుండటం, స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వర్గాన్ని తయారు చేయడంతో పార్టీ నాయకత్వం పిలిచి అక్షింతలు వేసిందట. ఈసారి సురేష్ ను మళ్లీ ఎక్కడకు షిఫ్ట్ చేస్తారో తెలియని పరిస్థితుల్లో ఆయన ఎటూ కాకుండా.. ఎవరికి కనపడకుండా హైదరాబాద్ కే పరిమితమయ్యారని తెలుస్తోంది.

# రాష్ట్రంలో కల్తీ మద్యం చావులకు చంద్రబాబే కారణం

- మొదటి పేజీ తరువాయి

టీడీపీ మద్యం సిండికేట్ ముఠాలు తయారు చేస్తున్న కల్తీ మద్యం తాగి మద్యానికి అలవాటున్నవారు ఉన్నట్టుండి తీవ్ర అనారోగ్యం బారిన పడి ఏమైందో తెలుసుకునే లోపే మృత్యు కౌగిట్లోకి చేరిపోతున్నారు. ప్రమాదకర స్పిరిట్‌లో కారమిల్, రంగు నీళ్లు కలిపి బ్రాండెడ్ మద్యంగా విక్రయిస్తూ మందుబాబుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. రాష్ట్రంలో 3,396 ప్రైవేటు మద్యం దుకాణాలన్నీ టీడీపీ సిండికేట్ గుప్పిట్లోనే ఉన్నాయి. ఇక వాటికి అనుబంధంగా దాదాపు 75 వేల బెల్ట్ దుకాణాలను కూడా సిండికేట్ నిర్వహిస్తోంది. ఆ మద్యం దుకాణాలు, బెల్ట్ షాపుల్లో కల్తీ మద్యాన్ని బ్రాండెడ్ మద్యంగా విక్రయిస్తున్నారు. ఏసీ బ్లాక్, ఓల్డ్ అడ్మిరల్, ఎస్పీవై 999 తదితర బ్రాండెడ్ మద్యం పేరుతో కల్తీ మద్యాన్ని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కల్తీ మద్యం తాగి ఇటీవల పలువురు హఠాత్తుగా తీవ్ర అనారోగ్యం బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. ఆ చావులకు టీడీపీ కల్తీ మద్యం సిండికేట్ కారణమన్న వాస్తవాన్ని చంద్రబాబు సర్కారు కప్పి పుచ్చుతోంది. కల్తీ మద్యం తయారీకి కీలకమైన స్పిరిట్‌ను అక్రమంగా సరఫరా చేస్తున్న టీడీపీ పెద్ద తలకాయల జోలికి ఎక్సైజ్ శాఖ వెళ్లకుండా సీఎం చంద్రబాబు అండగా ఉండి కాపాడుతున్నాడు. అనకాపల్లి, పశ్చిమ గోదావరి, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, అనంతపురం, వైఎస్సార్ కడప తదితర జిల్లాల్లో నిర్వహించిన దాడులతో కల్తీ మద్యం రాకెట్ దందా వెనుక టీడీపీ కీలక నేతలు, ప్రజాప్రతినిధుల కుటుంబాలే ఉన్నట్టు స్పష్టమైంది.

**రాష్ట్రంలో దాదాపు డజను కల్తీ మద్యం యూనిట్లు**

స్పిరిట్ కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం నుంచి నియంత్రణ ఉంటుంది. పరిశ్రమలు కూడా ఓ పరిమితికి మించి కొనుగోలు చేయకూడదు. అయితే కోవిడ్ వ్యాప్తి సమయంలో శానిటైజర్ల తయారీ కోసం ఆ పరిమితిని తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కోవిడ్ పరిస్థితులు లేనప్పటికీ స్పిరిట్‌ను భారీగా కొనుగోలుకు అనుమతిస్తున్నారు. దీన్నే టీడీపీ మద్యం సిండికేట్ తమ దందాకు అవకాశంగా మలుచుకుని కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల్లోని స్పిరిట్ తయారీ పరిశ్రమల నుంచి డిస్టిలరీల పేరిట అవసరానికి మించి భారీ ఎత్తున కొనుగోలు చేస్తున్నాయి. అలా సేకరించిన స్పిరిట్‌ను అక్రమంగా కల్తీ మద్యం యూనిట్లకు తరలిస్తున్నాయి. రెండు మూడు జిల్లాలకు ఒక యూనిట్ చొప్పున రాష్ట్రంలో దాదాపు డజను కల్తీ మద్యం యూనిట్లను నెలకొల్పి కల్తీ మద్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏరులై పారిస్తున్నారు. యానాంతో పాటు పొరుగున ఉన్న కర్ణాటక, తమిళనాడుకు కూడా కల్తీ మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. టీడీపీ సిండికేట్ కి అధికారిక నెట్‌వర్క్ ఉండటంతో కల్తీ సరుకును యథేచ్ఛగా బ్రాండెడ్ మద్యంగా విక్రయిస్తున్నారు. ప్రతి మూడు బాటిల్స్‌లో ఒక కల్తీ మద్యం బాటిల్ ని విక్రయిస్తున్నారు. ఓల్డ్ అడ్మిరల్, ఏసీ బ్లాక్ విస్కీ, ఎస్పీవై 999 పేరుతో ఈ కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. మద్యం ప్రియుల ప్రాణాలను ఫణంగా పెట్టి టీడీపీ మద్యం సిండికేట్ ఒక్క ఏడాదిలో రూ.వేల కోట్ల దోపిడీని సాగించింది.

**ఏడాదిలోనే రూ.5,280 కోట్ల విలువైన కల్తీ మద్యం విక్రయం**

రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2024%-%25లో మద్యం అమ్మకాల ద్వారా రూ.28,500 కోట్ల ఆదాయం వచ్చి%శీ%ది. 2025-26లో రూ.35 వేల కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం క్వార్టర్ బాటిళ్లలో మూడోవంతు కల్తీ మద్యం విక్రయించినట్లు అంచనా వేస్తున్నారు. ఆ ప్రకారం దాదాపు 48 కోట్ల క్వార్టర్ బాటిళ్ల మేర కల్తీ మద్యాన్ని విక్రయించారు. ఒక్కో క్వార్టర్ బాటిల్‌ను రూ.110 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ లెక్కన ఒక్క ఏడాదిలోనే రూ.5,280 కోట్ల విలువైన కల్తీ మద్యాన్ని తాగించి సొమ్ము చేసుకున్నారు.

# పోలీసు రాజ్యమా?.. బాబు నియంతృత్వ రాజ్యమా?

- మొదటి పేజీ తరువాయి

నిర్బంధం, వేధింపులు, తప్పుడు కేసులు కనిపిస్తున్నాయి. గుంటూరు మిర్చి యార్డ్ పర్యటన నుంచి బంగారుపాళ్యం పర్యటన.. దాకా ప్రతీసారి తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారాయన.

గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు నమోదు చేశారు

రామగిరిలో టీడీపీ గూండాల దాడిలో చనిపోయిన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తే తోపుతుర్తి ప్రకాష్ రెడ్డి మీద అక్రమ కేసు పెట్టారు

పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్తే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్టు చేశారు

పల్నాడులో పోలీసు వేధింపులకు ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించటానికి వెళ్తే ఐదు కేసులు నమోదు చేశారు

131 మందికి నోటీసులు జారీ చేశారు, సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు

తప్పుడు కేసులు, అరెస్టులు, మీడియా అసత్య కథనాలతో చంద్రబాబు ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కే ప్రయత్నం చేయొచ్చు. కానీ, వేధింపులు ఎదురైనా సరే రాష్ట్రంలో ఉన్న ఏకైక ప్రతిపక్షంగా ప్రజల సమస్యలపై పోరాడుతూనే ఉంటాం అని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# కుర్చీ దొరకడం అంత ఈజీ కాదు..

'మేం (రాజకీయ నాయకులు) కుర్చీ కోసం ఆరాటపడుతుంటే మీరు (అడ్వొకేట్లు) మాత్రం కుర్చీ ఖాళీగా ఉన్నా కూర్చోవడంలేదు' అంటూ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. కర్ణాటక ముఖ్యమంత్రి పీఠం కోసం కొంతకాలంగా వివాదం రేగుతున్న విషయం తెలిసిందే. డీకే శివకుమార్ సీఎం పదవిని ఆశిస్తుండగా.. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన సీటును వదులుకోవడానికి ఇష్టపడడంలేదు. ఈ విషయంపై ఇటీవల డీకే వర్గం ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలతో కర్ణాటక కాంగ్రెస్ లో దుమారం రేగుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కుదిరిన ఒప్పందం ప్రకారం త్వరలోనే ముఖ్యమంత్రి మార్పు జరుగుతుందని డీకే వర్గం నేతలు అంటున్నారు. అయితే, ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు.

ఈ వివాదం ఇలా కొనసాగుతుండగా తాజాగా శుక్రవారం బెంగళూరులో

అడ్వొకేట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కెంపెగౌడ జయంతి వేడుకలకు డీకే శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీకే మాట్లాడుతూ.. సభలో చాలా కుర్చీలు ఖాళీగానే ఉన్నప్పటికీ లాయర్ మిత్రులు కూర్చోవడంలేదని అన్నారు. కుర్చీ విలువ బహుశా మీకు తెలిసి ఉండకపోవచ్చని, ఖాళీగా కనిపిస్తే వెంటనే కూర్చోవాలని వ్యాఖ్యానించారు. తాము కుర్చీ కోసం ఎంతగానో ఆరాటపడతామని చెబుతూ మీరు మాత్రం ఇతరుల కోసం కుర్చీని త్యాగం చేస్తున్నారని చెప్పారు. దీంతో సభలో నవ్వులు విరిసాయి. కర్ణాటక సీఎం కుర్చీని దృష్టిలో పెట్టుకునే డీకే ఈ వ్యాఖ్యలు చేశారని స్పష్టంగా తెలిసిపోతోందంటూ రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

- మొదటి పేజీ తరువాయి

అప్పులు చేయవద్దని న్యాయ విద్యార్థులను మరియు వారి కుటుంబాలను ఆయన హెచ్చరించారు, భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని నొక్కి చెప్పారు. విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ అని, ఒకరి ప్రతిభ వారి పని ద్వారా నిరూపించుకోవాలని ఆయన అన్నారు. విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలపై అప్పుల భారం మోపవద్దని ఆయన సూచించారు. న్యాయ వృత్తిలో అంకితభావం మరియు ప్రజాసేవ యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు.

ఇక, నేడు న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో హైలైట్ చేశారు, భారతదేశం వివిధ న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, న్యాయవాదులు మరియు న్యాయసేవలో ఉన్నవారు అందరి మాటలను జాగ్రత్తగా వినడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, దీనిని సరిగ్గా ఉపయోగించుకుంటే తీర్పులను వేగంగా అందించడంలో సహాయపడుతుందని సీజేఐ తెలిపారు.

## నా కుమారుడు అమెరికా ప్రెసిడెంట్ కావాలనేది నా కోరిక

- మొదటి పేజీ తరువాయి

మస్క్ దగ్గర డబ్బు ఉంది, తనకు ఫాలోయింగ్ ఉందని అన్నారు. తన కుమారుడు అమెరికాలోనే పుట్టి పెరిగాడని... తన కుమారుడు అమెరికాకు ప్రెసిడెంట్ కావాలనేదే తన కోరిక అని చెప్పారు.యెమెన్ లో పని చేస్తున్న కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్షపైనా కేఏ పాల్ స్పందించారు. ఈ నెల 16న ఆమెకు శిక్షను అమలు చేయబోతున్నారు. తన వ్యాపార భాగస్వామి తలాల్ అబ్దో మెహదీని 2017లో ఆమె హత్య చేశారు. 2020లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. ఫైనల్ అప్పీల్ 2023లో రిజెక్ట్ అయింది. ఆమెకు క్షమాభిక్షను ప్రసాదించాలని పాల్ కోరారు.

నిమిష ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని యెమెన్ ప్రధానికి లేఖ రాశానని

పాల్ తెలిపారు. ప్రియ ఎన్నో కష్టాలు పడిందని... ఆమె బిజినెస్ పార్ట్ నర్ ఆమెకు నరకం చూపించాడని చెప్పారు. ఆయన నుంచి ఎలా తప్పించుకోవాలో అర్థం కాక ఆయనను హత్య చేసిందని... ఆమె చేసిన హత్యను ఖండిస్తున్నానని... కానీ, ఆమెకు క్షమాభిక్ష పెట్టాలని కోరారు. ఆమెకు క్షమాభిక్ష పెడితే యెమెన్ ప్రెసిడెంట్ ని నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేస్తామని చెప్పారు. యెమెన్ లో మహిళలకు రక్షణ లేదని విమర్శించారు.

# శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ

- మొదటి పేజీ తరువాయి

**పెన్ పవర్ డెస్క్:**తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి భక్తులకు మెరుగైన సేవలను అందించేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతోందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. టీటీడీలోని పలు విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని ఆనం చెప్పారు. సీఎం ఆమోదం పొందిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 160 ఆలయాల్లో భక్తులకు దర్శనాన్ని సులభతరం చేశామని, నాణ్యమైన ప్రసాదాలను అందిస్తున్నామని చెప్పారు. 300 ఆలయాలకు ధూప, దీప, నైవేద్యాలకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. 200కు పైగా ఆలయాల పునర్నిర్మాణం కోసం కామన్ వెల్ఫేర్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేశామని వెల్లడించారు.

# సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

- మొదటి పేజీ తరువాయి

అధికారులకు విజయసాయి సమాచా రం అందించారు. తనకు ముందుగా నిర్ణయిం చుకున్న కార్యక్రమాలు ఉన్నందువల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని... విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయి తొలిసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఆ సందర్భంగా కుంభకోణంలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం రిమాండ్ లో ఉన్నారు.

మరోవైపు, ఈ ఉదయం విజయసాయి చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనేవిధంగా భగవద్గీత శ్లోకాన్ని ఆయన పోస్ట్ చేశారు.

## అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు

- మొదటి పేజీ తరువాయి

విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు. "కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## "చీకట్లో" వ్యాఖ్యల ఫలితం... పేర్ని నానిపై కేసు నమోదు

- మొదటి పేజీ తరువాయి

కనపర్తి శ్రీనివాసరావు ఈ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. పేర్ని నాని వ్యాఖ్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. పేర్ని నాని తన ప్రసంగంలో, "రప్పా రప్పా అని కేకలు వేయడం కాదు... చీకట్లో కన్ను కొడితే పని అయిపోవాలి. ఏదైనా చేయాలంటే నిశ్శబ్దంగా చేయండి, అరవకండి" అని అన్నారు. ఈ వ్యాఖ్యలను రహస్యంగా రాజకీయ హింసకు ప్రోత్సాహించేలా ఉన్నాయని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ ప్రసంగం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అవనిగడ్డ నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ ఉద్రిక్తతలను పెంచి, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. కనపర్తి శ్రీనివాసరావు తన ఫిర్యాదులో పేర్ని నానిని 'రైస్ స్కామ్‌స్టర్'గా పేర్కొన్నారు, ఆయన వ్యాఖ్యలు సమాజంలో అరాచకాన్ని సృష్టించవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేసులో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## జగన్ మనసులోని మాటలనే పేర్ని నాని, ప్రసన్న మాట్లాడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

తాజాగా పేర్ని నాని కూడా అలాంటి వ్యాఖ్యలే చేస్తున్నారని... ఏదైనా చేయాలంటే చీకట్లో కన్నుకొడితే అయిపోవాలని కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. సొంత పార్టీ కార్యకర్త సింగయ్యను కారుతో తొక్కించిన జగన్... ఆ తప్పును కప్పిపుచ్చేందుకు సింగయ్య భార్యను బెదిరించి తప్పుడు ప్రకటన ఇప్పించారని దేవినేని అన్నారు. సోదరి వరుస అయ్యే మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పట్ల ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను జగన్ ఖండించకుండా సమర్థించారని మండిపడ్డారు. జగన్ మనసులోని మాటలనే పేర్ని నాని, ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు.కర్మఫలం అంటూ విజయసాయిరెడ్డి భగవద్గీత శ్లోకాలు వల్లిస్తున్నారని.... నీ దగ్గర పని చేసిన అధికారులే సిట్ విచారణలో నీ గుట్టు విప్పుతున్నారని దేవినేని ఉమా అన్నారు.

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు.



# ప్రారంభానికి నోచుకోని కోవిలంపాడు గ్రామ సచివాలయ నూతన భవనం

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 11**

మండల పరిధిలోని కోవిలంపాడు గ్రామ సచివాలయ నూతన భవనంను గత వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి లక్షలాది రూపాయలతో నిర్మించి నిర్మాణ పనులు పూర్తిచేసి సంవత్సరము దాటినప్పటికీ ఇంకా ప్రారంభానికి నోచుకోకపోవడంతో చాలాసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసిన నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదని పలువురు గ్రామస్తులు తెలిపారు గత వైసిపి ప్రభుత్వం గ్రామంలోని ఉర్దూ పాఠశాల గది ఖాళీగా ఉండటంతో అక్కడ సచివాలయమును ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నారు కానీ ఆ గది చిన్నది కావడంతో సచివాలయమునకు పనుల నిమిత్తం ప్రజలు ఎక్కువమంది ఒకేసారి వచ్చేసరికి నిలబడడానికి కూడా స్థలం లేదు సచివాలయ సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారు ఇంత చిన్న గదిలో సచివాలయం నడపడం వల్ల సర్వీసుల కోసం వచ్చే గ్రామస్తులు గదిలోకి రావడానికి కూడా తగిన స్థలం లేకపోవడం, గాలి వెలుతురు సరిగా లేకపోవడం ప్రజలు ఎక్కువ మంది వస్తే కనీస సౌకర్యాలు లేక ప్రజలకు సేవలు అందించేందుకు అంతరాయం ఏర్పడి పిల్లలు వృద్దులు మహిళలు ఎక్కువసేపు నిలబడాల్సి వస్తుందని పలువురు గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించి గ్రామ ప్రజలకు సేవలు అందుబాటులోకి తీసుకు రావాలని పలువురు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పెన్ పవర్ ప్రకాశం

### ఎమ్మెల్యే ఏలూరి సొంత నిధులతో

# ఆలేరు వాగు ఆధునికరణ

**వాగు గండ్లు పూడుస్తూ...కట్టలు బలోపేతం**

**వాగులో చెత్త, మట్టి తొలగిస్తున్న వైనం**

**యుద్ధ ప్రాతిపదికన వాగు పనులు**

**అన్నదాతల్లో వెల్లి విరుస్తున్న ఆనందం**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 12**

అనేక ఏళ్ళుగా ఆధునికరణకు నోచుకోక అస్తవ్యస్తంగా ఉన్న ఆలేరు వరద వాగుకు మహర్దశ పట్టుకుంది. వరదలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు కొండంత అండగా నిలవాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన సొంత నిధులతో ఆలేరు వాగు కట్టలను పట్టిష్ట పరుస్తున్నారు. కాలువలో పేరుకుపోయిన చెత్త, ఒండ్రు మట్టిని తొలగిస్తున్నారు. సంతరావూరు నుంచి కొడవలి వారి పాలెం, జరుగులవారిపాలెం, నాయుడువారిపాలెం, దగ్గుబాడు, పావులూరు వరకు ఈ వరద కాలవను ఆధునికరిస్తున్నారు. గత అనేక ఏళ్లుగా వరద వాగు ఆధునికరణకు నోచుకోకపోవడం వల్ల... వాగు పొంగిపొర్లుతుందని, 30చోట్ల గండ్లు పడి వరదలు సమయంలో పంట భూములన్నీ నీట మునుగుతున్నాయని రైతులు ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సమస్య పరిష్కారానికి అధికారులు ఆదేశించారు. తన సొంత నిధులతో యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. ఆలేరు వాగు కట్టల ఆధునికరణ పనులు శర వేగంగా సాగుతున్నాయి. తాము సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సమస్య పరిష్కారాన్ని కృషి చేసి అన్నదాతలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ఏలూరికి రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**వరదకు అడ్డుకట్ట... రైతులకు సాగునీరు...**

ఆలేరు వాగు ఆధునికరణ పనులతో వరద నీరు ముప్పు నుంచి పంటలకు రక్షణతో పాటు పలు ప్రాంతాలలో చెక్ డ్యామ్ లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు సాగునీరు పుష్కలంగా అందే అవకాశం ఉంది. ఎమ్మెల్యే ఏలూరి చేసిన కృషి ఫలితంగా లక్షలాది ఎకరాలకు వరద ముప్పు తప్పనుంది. రైతులకు మేలు జరగనుంది.

# వైకాపా పాలనలో 10 లక్షల కోట్ల అప్పులు

**- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు**

**- 44, 45 డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 12**

వైకాపా ఐదు సంవత్సరాల పరిపాలనలో పది లక్షల కోట్ల అప్పులు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేశారని, రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కి నోచుకోకుండా వైకాపా నేతలు సర్వనాశనం చేశారని ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా మండిపడ్డారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం 44, 45 డివిజన్లలో ఎమ్మెల్యే దామచర్ల ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన ఏడాది సంక్షేమ పాలనను, ఒంగోలు నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. స్థానికులు చిన్న చిన్న సమస్యలు తప్ప అంతా బాగుందని సంతోషంగా ఉన్నామని చెప్పడంపై ఆయన సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, కల్తీ మద్యంతో వేల కోట్లు అక్రమాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆరోపించారు. సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి అక్రమార్జనపై దృష్టి సారించారని వైకాపా గత పాలనపై ఆయన విమర్శలు గుప్పించారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి 151 సీట్లను ప్రజలు ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఎన్నికల మ్యానిఫెస్టో మేరకు సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు బండారు మదన్, 44, 45 డివిజన్ల టిడిపి అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**డిఐ వాటర్ పైప్ లైన్ కు శంకుస్థాపన**

44వ డివిజన్ కర్నూల్ రోడ్డు నందు 94 లక్షలతో నిర్మించునున్న కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్ వద్ద నుండి శ్రీరాం కాలనీ వరకు డిఐ వాటర్ పైప్ లైన్ పనులకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మునిసిపల్ కమిషనర్ కే.వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు. 45 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 45 మందికి మంజూరైన 77 లక్షల 33వేల రూపాయల ఆర్థిక సహాయ చెక్కులను స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు లబ్దిదారులకు అందజేశారు.







# పాలనలో 'కూటమి' విఫలం

**-రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగడతాం**

**-సీఎం చేసిన దగాను ఇంటింటికి వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం**

**-పార్టీ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా - ఇంచార్జి దద్దాల**



**పామూరు, పెన్ పవర్ జూలై12.**

సుపరిపాలనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేసారని విమర్శించారు.. స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో శనివారం మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో జబాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ (రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ) కార్యక్రమంపై మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా "బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ " అనే క్యూఆర్ కోడ్ ఉండే పోస్టర్లను ఆవిష్కరించారు.. అనంతరం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టపడిన కార్యకర్తలను గుర్తుపెట్టుకొని, వైయస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యత వారికే ఇస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైయస్ఆర్సీపీ కార్యకర్తలపై దాడులు ఎక్కవయ్యాయన్నారు. అక్రమ అరెస్టులతో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే ప్రజలు మోసపోయారని, అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడొద్దన్నారు.. పార్టీ పూర్వవైభవం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, అలాగే మండలంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే నేతగా ఇప్పటికి వైయస్ జగనన్న పై ప్రజల్లో ఆదరణ ఉందని అన్నారు.. నియోజకవర్గంలో 2029 ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేసి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి గార్ల మాట్లాడుతూ చంద్రబాబు హామీలను నమ్మి ప్రజలు ఓట్లే వేస్తే ప్రజలను మోసగించారని ఆరోపించారు. అంబేద్కర్ రాజ్యాంగ కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి సీఎం చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మనం అందరం దద్దాల నారాయణ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, యాదల సాయి కిరణ్, గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ బాష, జొన్నలగడ్డ గోవిందయ్య, షేక్ గయాజ్, తుపాకుల ఆంజనేయులు రెడ్డి, చెనికల శ్రీనివాసులు, శ్రీరామ శ్రీనివాసులు, గంధం ఏసురత్నం, మిరియం రామారావు, బద్రిస్వామి రంగారెడ్డి, మెడిబలిమి గురవయ్య, సుభాషిణి, పద్మావతి, తాతపూడి రాము, పిన్నిక రత్తయ్య, మోరబోయిన రాధాకృష్ణ, కందుల శివరామిరెడ్డి, కోడూరి లక్ష్మీనారాయణ రెడ్డి, సీహెచ్ బాలిరెడ్డి, ఎలిక అచ్చయ్య, తవ్వ సాగర్ రెడ్డి, 80% నాయబ్ రసూల్, రేగలగడ్డ నాగరాజు, సైకం సుబ్బారెడ్డి, పాలేటి ప్రేమ్ కుమార్, షేక్ కాలేషా, పఠాన్ రసూల్ ఖాన్, సూరిపోగు మాల్యాద్రి, మర్రి రాజు, రాచకొండ మహేంద్ర, చెనికల వెంగళరావు, షేక్ నాగూర్ బాష, చల్లా నారాయణ యాదవ్, కోటపాటి మాలకొండయ్య, గిరిబాబు యాదవ్, మితికాల బాలకృష్ణ, షేక్ రసూల్, నాగిని రసూల్, ఇర్రి వెంకటేష్, మన్నెం మాధవ, కోడూరి రామసుబ్బారెడ్డి, దేవిరెడ్డి జనార్దన్ రెడ్డి, పుట్లూరి రవీందర్ రెడ్డి, బోసురెడ్డి, షేక్ షబ్బీర్, సూరిపోగు నారాయణ, బోయ్యల్ల మహేష్, బోయల్లా మల్లికార్జున రెడ్డి, బోయల్లా తిరుపతి రెడ్డి, ఆంద్ర ఏసు, నీరుకట్టు శ్రీనివాసులు, షేక్ మహబూబ్ బాష, నీరుకట్టు కొండలరావు, పిరికిటి వెంకటనారాయణ, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పోలు లుబోయిన నరసింహ రావు, గాజులపల్లి శ్రీనివాసుల రెడ్డి, పబ్బత్తి సూరి, మంచికట్టి మధుసూదన్ రావు, తవ్వ మాలకొండారెడ్డి, తాళ్ల నాగేశ్వరరెడ్డి, పోలు బాలురెడ్డి, ఇజ్రాయెల్, షైక్ రసూల్, సైకం నారాయణ రెడ్డి, మారాంరెడ్డి మాలకొండారెడ్డి, నీరుకోట్టు కొండలరావు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# కార్మికుల కర్షకుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుంది

## - ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి







**దర్శి జులై 12 పెన్ పవర్ :**

విజయవాడలోనీ ఆంధ్రరత్న భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగుల కేకేసి రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధులు షేక్ మస్తాన్ వలి, షేక్ సైదా, కిరణ్ కుమార్ రెడ్డి, విజయవాడ నగర అధ్యక్షులు నరహరి శెట్టి నరసింహారావు, బొడ్డు సతీష్, అయ్యప్ప తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని కేకేసి విభాగం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుంది అని తెలిపారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాల కార్మికులకు, కర్షకులకు అండగా నిలుస్తూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మేలును ప్రతి ఒక్కరికి కేకేసి ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా గ్రామస్థాయి నుండి గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉన్న అన్ని కమిటీలను వీలయినంత త్వరగా పూర్తి చేయాలన్నారు. పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధులు షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతూ కార్మికులకు కష్టానికి తగ్గ జీతాలను ఇవ్వకుండా కార్పొరేట్ శక్తుల తొత్తులుగా మారాయి అన్నారు. సమస్య ఎక్కడున్నా కార్మికులకు కర్షకులకు కేకేసి ద్వారా అండగా నిలుస్తూ వారి సమస్యల ఉద్యమించాలన్నారు. అదేవిధంగా షేక్ సైదా మాట్లాడుతూ కేకేసి అనగా కార్మికులకు, కర్షకులు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్. ప్రభుత్వం ద్వారా పనికి తగ్గ వేతనాన్ని ఇచ్చేలా ఉద్యమిస్తూ కార్మికుల్లో, కర్షకుల్లో ఒక భరోసా నింపే దిశగా పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కేకేసి విభాగంలో ఇటీవల నూతనంగా నియామకైనా కమిటీలతో చర్చించారు వారి నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా గ్రామ మండల నియోజకవర్గ జిల్లాల రాష్ట్రస్థాయిలో కమిటీలను వేలనంత త్వరగా పూర్తిచేసి కేకేసి విభాగం కేకేసి ద్వారా కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ కేంద్రంలో ప్రధాన మంత్రి గా రాహుల్ గాంధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా షర్మిలమ్మ ను ముఖ్యమంత్రిగా చేసుకునేలా ప్రతి ఒక్కరూ కష్టపడి వారి బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఎమ్మెల్యే, యం.పి.లుగా మంచి అవకాశాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకేసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు యం.యం.డి.ఇమామ్, ప్రభాకర్ జిల్లా చైర్మన్లు, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యదర్శులు, సోషల్ మీడియా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### పట్టణంలో బైక్ ర్యాలీ




**గిద్దలూరు పెన్ పవర్ జులై 12**

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని గత నెల రోజుల నుంచి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో 12వ తేదీ నుంచి నెరవధిక సమ్మె చేస్తున్నామని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు పి మస్తాన్ రెడ్డి ఎం మౌలాలి తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, క్యాటగిరి వైజ్ గా కార్మికులకు అందరికీ వేతనాలు ఇవ్వాలని, రిటైర్డ్ అయిన ఇంజనీరింగ్, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల పిల్లలకు ఉద్యోగం కల్పించాలని, వయోపరిమితి 62 సంవత్సరాల కు పెంచాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న నిరవర్ధిక సమ్మెలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అందరూ పాల్గొంటున్నారని అన్నారు. సమస్య పరిష్కరించకపోతే ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగయ్య పుల్లయ్య రంగస్వామి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మరణించిన భూపాల్ రెడ్డి అంత్యక్రియలు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 12**

రాచర్ల మండలం, ఒద్దులవాగుపల్లె గ్రామంలో విద్యుత్ షాక్ తో శుక్రవారం మరణించిన మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు అన్నపురెడ్డి భూపాల్ రెడ్డి అంత్యక్రియలు శనివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు భూపాల్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

# మద్యపానంతో జీవితాలను పాడు చేసుకోవద్దు

### జిల్లా ఎక్సైజ్ అధికారి ని ఆయేషా బేగం





**పొదిలి, పెన్ పవర్, జూలై 12**

మద్యపానంతో బంగారు భవిష్యత్తులను, జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా ఎక్సైజ్ అధికారిని ఎస్ ఆయేషా బేగం కోరారు మంగళవారం నాడు మండలంలోని తల మళ్ళ గ్రామ సచివాలయం వద్ద మద్యపానం పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎక్సైజ్ అధికారిని ఆయేషా బేగం మాట్లాడుతూ మద్యపాన వ్యసనం వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి వివరించారు అలాగే ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులు కలిగించే మద్యపాన అలవాటుకు అందరూ దూరంగా ఉండాలని సూచించారు అలాగే మద్యపాన వ్యసనం వల్ల అధిక సంఖ్యలో పేద, మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని ఆమె చెప్పారు అటువంటి వ్యసనాలకు దూరంగా ఉండి, కుటుంబ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆమె సూచించారు అనంతరం పొదిలికి విచ్చేసిన ఎక్సైజ్ అధికారిని ఆయేషా బేగం స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు పెండింగ్ కేసుల పట్ల ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని జిల్లా ఎక్సైజ్ అధికారిని ఆయేషా బేగం ఆదేశించారు ఈ కార్యక్రమంలో పొదిలి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అరుణకుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో బౌద్ధ ధర్మ ప్రచార పాదయాత్ర




**కార్పొరేషన్ ఒంగోలు పెన్ పవర్ జులై 12**

ఆషాడ పౌర్ణమి సందర్భంగా బౌద్ధ ధర్మ ప్రచార కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఒంగోలు నగరంలో బౌద్ధ ధర్మ ప్రచార పాదయాత్ర నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గల మంచి పుస్తకం షాపు నుంచి పాదయాత్రను ప్రారంభించి ట్రంకు రోడ్డు, గానుగ పాలెం, రంగారాయుడు చెరువు మీదుగా గాంధీ పార్కు వద్ద బుద్ధ వందనం, అంబేద్కరు వందనంతో పాదయాత్రను ముగించారు. పాదయాత్రలో ప్రజలకు బౌద్ధ ధర్మ అవగాహన కరపత్రాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ముగింపు సభలో పాల్గొన్న ది బుద్ధిస్ట్ సొసైటి ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు , నేషనల్ ట్రస్ట్ ఉపాసక వై.హిరిబాబు మాట్లాడుతూ సుమారు 2533 సంవత్సరాల గౌతమ బుద్ధుడు శీలము, జ్ఞానము ప్రధానంగా ఆషాడ పౌర్ణమి రోజున అష్టాంగ మార్గాన్ని బోధించాడని చెప్పారు. జూలై 21వ తేదిన ఒంగోలు అంబేద్కర్ భవనం నందు ప్రదర్శన జరిగే బుద్ధునితో నా ప్రయాణం అనే అంబేద్కర్ నాటకాన్ని బౌద్ధాభిమానులు, అంబేద్కర్ అభిమానులు సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఐ జిల్లా అధ్యక్షుడు ఉపాసక వై.మహేష్ నాగ, బి.ఎస్.ఐ కార్యకర్తలు, రైతు సంఘం నాయకులు చుండూరి రంగారావు, బహుజన రచయిత కత్తి కళ్యాణ్, సింగరాయకొండ బౌద్ధ దమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు అల్లు వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా బి.ఎస్.పి నాయకులు లక్ష్మీనారాయణ, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, సి.పి.ఐ.ఎం.ఎల్ నాయకులు బి.సుబ్బారావు, గిరిజన సంఘం నాయకులు పి.సత్యం, ఎ.ఐ.బి.ఎస్.పి నాయకులు టి. వెంకట స్వామి, బి.సి సంఘ నాయకులు జి.మస్తానరావు, ఐ.ఎల్. పి నాయకులు డి.సుందరం, బౌద్ధాభిమానులు మురహరి,సుబ్బారావు, పి.మోహన రావు, ఏడుకొండలు, జి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులు సమస్యలు పరిష్కరించాలి

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 12**

విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖలో పనిచేస్తున్న, పనిచేసి పదవి విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర సంఘం మాజీ జనరల్ సెక్రెటరీ కె. ఈశ్వరరావు అన్నారు. నగరంలోని హైదరి క్లబ్ లోని సమావేశ మందిరంలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ శాఖల ఉద్యోగుల గానే వారికి కూడా పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలు పెంచాలని, 2010 పిఆర్సీ ప్రకారం ఫిట్మెంట్ ఇవ్వాలని, డిఏ బకాయిలు ఇవ్వాలనే డిమాండ్ల తో ఈ సదస్సు ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఈ డిమాండ్ల పరిష్కారం కోసం అనేక మంది ప్రజాప్రతి నిధుల దగ్గరకు వెళ్లి విన్నవించినప్పటికీ పరిష్కారం కాలేదని ఇటీవల కాలంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి సమస్యలను తీసుకోవడం జరిగిందని వారు వెంటనే ప్రభుత్వం తో చర్చించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి అవసరమైతే ప్రత్యక్షంగా పోరాటానికి కూడా శ్రీకారం చుడతామని వారు తెలిపారు. ఈ సదస్సులో మురళీకృష్ణ, రమణ, కే సిహెచ్ రమణయ్య, రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



# సి ఎస్ పురం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిఐ భీమా నాయక్




**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 11**

మండల కేంద్రమైన సిఎస్పురం పోలీస్ స్టేషన్ ను పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్ లోని కేసుల రికార్డులను రిజిస్టర్లను పరిశీలించారు పోలీస్ సిబ్బంది విధి నిర్వహణపై ఆరా తీశారు తనిఖీ అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు స్టేషన్ వద్దకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని ఫ్రెండ్లీ గా సమస్యలు పరిష్కరించేలా చూడాలని, ప్రత్యేకంగా రాత్రిపూట దొంగతనాలు జరగకుండా ఉండేందుకు గస్తీ తిరగాలని ఆదేశించారు క్రమం తప్పకుండా రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించి ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఎం వెంకటేశ్వర్లు నాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రబాబు ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాల సాధ్యం

### రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య స్పష్టం





**పొదిలి, పెన్ పవర్, జులై 12**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య చెప్పారు శనివారం నాడు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న దామచర్ల సత్య గ్రామంలోని ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాలకొండ ఆదాయం రూ. 12,45,009



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 12**

అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 12,45,009 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్తరం ద్వారా రూ 7,850 కుంకుమార్చన ద్వారా రూ 20,880 తలనీలాల ద్వారా 49,625 , వాహన పూజలు ద్వారా రూ 5,680 వచ్చింది. స్వామి వారిని ప్రత్యేక దర్శనం ద్వారా 3,964మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారి నుంచి రూ3,96,400 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. స్థల పురాణం పుస్తకాల ద్వారా 920 రూమల అద్దెలు 33,910 , కవర్లు అమ్మకం ద్వారా 11,500 మరియు లడ్డు ప్రసాదం అమ్మకాలు ద్వారా 2,57,960అన్నదాన విరాళాలు 4,60,280 ఇతర ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్ నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అల్లినగరంలో 14వ తేదీ నుంచి మొహరం సరిగేసులు ప్రారంభం

### గోల్కొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో సాగనున్న మొహరం వేడుకలు.

### 17వ తేదీతో ముగియనున్న మొహరం వేడుకలు.



**కొమరోలు పెన్ పవర్ జూలై 12**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో మొహరం వేడుకలు ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని ఆ గ్రామ ముజావర్లు గోల్కొండ బ్రదర్స్ తెలిపారు. మొహరం వేడుకలను పురస్కరించుకొని ఆ గ్రామంలోని పీర్ల సావిడిలో గత వారం పీర్లను ప్రతిష్ఠించారు. కాగా ఈనెల 14వ తేదీన చిన్న సరిగేసు ,15వ తేదీన పగలు సరిగేసు, 16వ తేదీన పెద్ద సరిగేసు నిర్వహించి ,17వ తేదీన పేర్లను స్నానానికి తరలించే షహదత్ వేడుకను ఘనంగా, భక్తిశ్రద్ధలతో ,ఆనందోత్సవాలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని గోల్కొండ బ్రదర్స్ తెలిపారు. చిన్న సరిగేసు రోజున అగ్ని అగ్నిగుండాన్ని తవ్వి వేడుకలకు సిద్ధం చేస్తారు. ఇక పెద్ద సరిగేసు రోజున ఉదయం నుంచి ఆ గ్రామంలోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ట్రాక్టర్లతో వంట కలప, పురాతన చెట్ల మొద్దులను తెచ్చి అగ్నిగుండంలో వేస్తారు .ఆరోజు పెద్ద ఎత్తున అగ్నిగుండం దేదీప్యమానంగా వెలుగుతుంది. ఆ సందర్భంగా భక్తులు పీర్లచావిడికి వెళ్లి పీర్లకు పులగం ,పానకంతో కూడిన నైవేద్యం సమర్పించి పూజలు చేస్తారు. ఆరోజు రాత్రి అంతా పీర్ల చావిడి ప్రాంగణం భక్తులతో నిండి కలకలలాడుతూ ఉంటుంది. అదే రోజు తెల్లవారుజామున పీర్లను అలంకరించి గ్రామంలో మేళ తాళాలతో తప్పేట్లతో ఊరేగింపు నిర్వహిస్తారు. సదరు ఊరేగింపు మరుసటి రోజు ఉదయం 9 గంటల వరకు సాగుతుంది. మరుసటి రోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి పీర్లను బయటకు తీసి ఊరేగింపు నిర్వహిస్తారు. ఆ సందర్భంగా పీర్ల చావిడి ముందుగా అగ్నిగుండం లోని నిప్పు కణాలపై పలువురు భక్తులు నడిచి ఆ భక్తిని చాటుకుంటారు. అనేకమంది భక్తులు పీర్లకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ఆరోజు సాయంత్రం 6 గంటల నుంచి పీర్లను స్నానానికి తరలించి ,అక్కడి నుంచి తిరిగి అల్విదా విషాద గీతాలాపనతో పీర్లసావిడికి చేరుస్తారు .పెద్ద సరిగేసున జరిగే మొహరం వేడుకలను తిలకించేందుకు అల్లినగరం గ్రామంతో పొరుగు గ్రామాలైన తిమ్మారెడ్డి పల్లె, ఎర్రగుంట్ల, మధవ, వట్టివేగమానుపల్లే, తోపాటు కడప జిల్లాలోని బూరుగమానుపల్లె, రామేశ్వరం, వెంకటాపురం, నాగలకుంట్ల, తదితర గ్రామాల ప్రజలు ,కొమరోలు మండలంలోని కొమరోలు ,రెడ్డి చర్ల, బ్రాహ్మణపల్లి పంచాయతీలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు కూడా అధిక సంఖ్యలో తరలివస్తారు. మొహరం వేడుకల కార్యక్రమాలన్నీ సజవుగా, ప్రశాంత వాతావరణంలో సాగి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా ఉండేందుకు వీలుగా అన్ని జాగ్రత్తలు తీసుకొని మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లుగా గోల్కొండ బ్రదర్స్ తెలిపారు .కావున అల్లినగరం గ్రామపంచాయతీ లోని ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ముమ్మరంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 12**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు 16 వ వార్డు టీడీపీ అధ్యక్షుడు ధనంకుల హరిబాబు యాదవ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ కాలనీ సుపరిపాలన కు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ప్రతి గడపలో మహిళలను పెన్షన్, గ్యాస్, తల్లికి వందనం, పథకాలు అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుదేనని అన్నారు. అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15న మహిళలకు ఫ్రీ బస్ సర్వీస్, సూపర్ సిక్స్ తో పాటు సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## మాలకొండలో నిత్య అన్నదానానికి 1,116 బియ్యం అందజేత



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 12**

అయ్యవారి పల్లి పంచాయతీలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో ప్రతి శనివారం నిర్వహించే నిత్య అన్నదానానికి పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన బద్దెల మాలకొండా రెడ్డి (డీలర్) కుమారుడు బద్దెల లక్ష్మణ్ రెడ్డి 1,116 కేజీల బియ్యాన్ని శనివారం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ కు అందజేశారు. స్వామి వారి సన్నిధిలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు భక్తులు ముందుకు రావడం ఎంతో శుభపరిణామమని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ అన్నారు.

## ఎన్నికల హామీలపై నిలదీయండి

### మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 11**

ఎన్నికల హామీలు అమలు చేయకుండా కల్లబొల్లి మాటలతో సుపరిపాలన పేరుతో గ్రామాల్లో తిరుగుతున్న కూటమినేతలను పార్టీ శ్రేణులు ,ప్రజలు, ఎన్నికల హామీలు ఎందుకు అమలుచేయలేదో నిలదీయాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే ,వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి ,జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు కె కె రాజు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో )సంబంధించిన క్యూ ఆర్ కోడ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్ తో పాటు మరో 143 హామీలతో ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి ఏడాదైనా వాటిని అమలు చేయకుండా ప్రజలను తీవ్ర మోసం చేస్తున్నారని కదిరి బాబురావు విమర్శించారు. సుపరిపాలన పేరుతో గ్రామాలకు వచ్చే టీడీపీ నేతలను యువకులకు నిరుద్యోగ భృతి ,ఉపాధి అవకాశాలు ఎక్కడా అని ,మహిళలకు ఉచిత బస్సు ,ఆడబిడ్డ నిధి ,విద్యార్థుల తల్లులు తల్లికి వందనం బిడ్డలందరికి ఎందుకు ఇవ్వలేదో ,రైతులకు అన్నదాత సుఖీభవ ఎందుకు ఇవ్వలేదో నిలదీయాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసి ప్రజల మన్నలు పొందిన ఏకైక నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.

# ఎన్టీఆర్ గృహాల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### సిపిఐ మండల కార్యదర్శి ఎస్ కే వై పెద్ద మస్తాన్



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 11**

2014 -19 సంవత్సరములో గత తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ గృహాల పెండింగ్ బిల్లులు చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి ఎస్ కె వై పెద్ద మస్తాన్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19 సంవత్సరంలో పేదల సొంతింటి కల నెరవేర్చుటకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ గృహ పథకం కింద మంజూరు చేశారని ఎలక్షన్లు రావడంతో లబ్ధిదారులకు బిల్లులు రాకపోగా తదుపరి 2019-24 సంవత్సరములో వైసిపి ప్రభుత్వం పరిపాలనలో బిల్లులు చెల్లించలేదని, అప్పులు చేసి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు అసలు బిల్లులు వస్తాయో లేదో తెలియని అయోమయంలో ఎదురు చూస్తున్న తరుణంలో 2024 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెండింగ్ లో ఉన్న ఎన్టీఆర్ ఇల్లు ప్రస్తుత పరిస్థితిపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులకు ఆదేశించగా కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పడంతో బిల్లులు వస్తాయని ఆశతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు, ఈ నేపథ్యంలో గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మాణాలు ప్రారంభించిన గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో సహాయ ఇంజనీర్లు సిబ్బంది గ్రామాల్లో సర్వేను పూర్తి చేసి, ప్రస్తుత పరిస్థితిని ప్రత్యేక యాప్ లో నమోదు చేసి పూర్తిస్థాయిలో నివేదిక ప్రభుత్వానికి నివేదించినట్లు సంబంధిత అధికారులు తెలిపారని అప్పులు చేసి ఇల్లు నిర్మించిన లబ్ధిదారులకు అసలు బిల్లు వస్తాయో లేదో తెలియని అయోమయంలో ఎదురుచూస్తున్నారని అన్నారు లబ్ధిదారులు చాలామంది పూర్తి చేశారని, కొంతమంది లబ్ధిదారుల గృహాలు నిర్మాణాలు చేపట్టి మధ్యలో ఆగిపోయి ఉన్నాయని అన్నారు ప్రభుత్వము నుండి బిల్లులు వస్తాయని ఎదురుచూస్తూ, బిల్లుల కోసం గృహ నిర్మాణ సంస్థ కార్యాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు గృహ నిర్మాణ అధికారులను సంప్రదించగా లబ్ధిదారుల నివేదికను సర్వే నిర్వహించామని , నిధులు మంజూరు చేసిన వెంటనే లబ్ధిదారుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తారని తెలిపారని చెప్పారు చాలామంది ఇల్లు లేక అద్దె ఇంట్లో నివాసాలు ఉంటున్నారని, అప్పులు చేసి ఇంటి నిర్మాణాలు చేపట్టారని వడ్డీ కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని , పెండింగ్ బిల్లులు చెల్లించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు.


### పాలేగార్ల వారసత్వ హక్కులు గుర్తించి

# పెన్షన్ పునరుద్ధరించాలి

### పాలేగార్ల పెన్షన్ పునరుద్ధరణకు డిమాండ్

### నిబంధనలు సవరించాలి: పాలేగార్ల వారసులు

### చరిత్రకు గౌరవం - కట్టడాలు పరిరక్షణ



**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 12**

పూర్వం బ్రిటిష్ కాలంలో పాలేగార్లకు అందిన వారసత్వ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని, వారసులకు నిలిపివేసిన పెన్షన్ పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ పాలేగార్ల వారసుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎనుగొండ కేశవులు నాయుడు అన్నారు. గుంతపల్లె మండలం ఎర్రమనాయుని పాలెంలో శనివారం నిర్వహించిన పాలేగార్ల వారసుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన మాట్లాడుతూ కాకతీయుల కాలంలో పాలేగార్ల వ్యవస్థను పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటుచేసారని, వారు చెరువులు తవ్వించడం, ఆలయాల నిర్మాణం, అడవులు నరికించి వ్యవసాయం అభివృద్ధి చేయడం వంటి ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈస్ట్ ఇండియా కంపెనీ కాలంలో కలెక్టర్ థామస్ మన్రో పాలేగార్ల గ్రామాలను స్వాధీనం చేసుకుని వారసులకు పెన్షన్ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అయితే, ఈ రోజు చాలామంది పాలేగార్ల వారసుల పెన్షన్ నిలిపివేశారని, వాటిని పునరుద్ధరించేందుకు ఉన్న నిబంధనలను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాలేగార్ల చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, వారసత్వ కట్టడాలు అయిన కోటలు, బురుజులను పరిరక్షించాలని, పాలేగార్లు నిర్మించిన చెరువులకు వారి పేర్లు పెట్టాలని ఆయన సూచించారు. తమ హక్కుల సాధన కోసం కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లుతామని తెలిపారు. ఈ సందర్భంగా చరిత్ర పరిశోధకుడు తవ్వా ఓబుల రెడ్డి మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయాలని, బ్రిటిష్ కాలపు పాలేగార్ల రికార్డులను పరిశీలించాలని సూచించారు. ఆయన కూర్చిన ఫోటోలతో ఎర్రమనాయుని పాలెం, మారినేని పాలెం చరిత్రకు సంబంధించిన ముఖచిత్రాలను ఆవిష్కరించారు. పాలేగార్ల సంఘం ప్రధాన కార్యదర్శి కోర్లకుంట జానకీరఘు మాట్లాడుతూ తమ హక్కుల సాధన కోసం కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జి. చంద్రప్పనాయుడు, పార్థసారథి నాయుడు, బి.రామచంద్రప్పనాయుడు, సి. ప్రతాప్ నాయుడు, రాజగోపాలనాయుడు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, కొడవలి రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు

### ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్దే ప్రధాన లక్ష్యం

### -చెరుకుపల్లి వెంకటరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 11**

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు సూచనలతో మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఆ ప్రాంతంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని యాప్ లో నమోదు చేశారు ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ నవ్యాంధ్ర రూపకర్త సిఎం చంద్రబాబు ఒక విజనరీ కలిగిన నేత అని, ఆయన సారథ్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో నడుస్తోందన్నారు. అలాగే గత ఎన్నికల్లో చెప్పిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ బాషా, యేసు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ హర్షిణి అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 12**

శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రసాయనశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న ఎల్ .రవికాంత రెడ్డికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ జే. వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఫైథోకెమికల్ ఎనాలసిస్ సింథెసిస్ ,క్యారెక్టరైజేషన్ , యాంటీ బ్యాక్టీరియల్ యాక్టివిటీ, బయోలాజికల్ అప్లికేషన్స్ ఆఫ్ మెటాలిక్ (సిల్వర్, కాపర్ ఆక్సైడ్, జింక్ ఆ క్సైడ్ )నానో పార్టికల్స్ ఆఫ్ యుఫర్ బియా సర్పెన్స్ లీఫ్ ఎక్స్ట్రాక్ట్ అను పరిశోధన గ్రంథమును సమర్పించినందుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసినది. పి.హెచ్డీ సాధించిన రవికాంత్ రెడ్డి ని కాలేజీ డైరెక్టర్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కవిత, కాలేజీ డీన్ దాది ఆంజనేయులు, జిఎం శివరామ్, పిజి కాలేజ్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసుల రెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీను, క్యాంపస్ ఇంచార్జ్ ధీరేష్ , ప్రతాప్, అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది తమ అభినందనలు తెలియజేశారు.

# పేదరికం లేని సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## సుపరిపాలనకు చిరునామా కూటమి పాలన









**ఉలవపాడు పెన్ పవర్, జూలై 12:**

పేదరికం లేని సమాజ నిర్మాణం కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.

శనివారం ఉలవపాడు మండలం ఉలవపాడు పంచాయతీ అంబేద్కర్ నగర్ లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పెన్షన్ పెంపుదల ఉచిత గ్యాస్ సిలిండర్ తల్లికి వందనం మరియు పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.. ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుంటే వారి జాబితాను సిద్ధం చేయాలని పార్టీ నాయకులకు ఆదేశించారు రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని అందులో భాగంగానే గత ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకే వెళ్లి అందిస్తున్నారని ఒకవేళ అందరిని వారు ఉంటే ఏ కారణం చేత అందలేదన్న విషయం పై విచారణ జరిపి సంక్షేమ పథకాలు అందజేసే విధంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే తెలియజేశారు.. ప్రజలు కూటమి ప్రభుత్వం పనితీరుపై హర్షం వ్యక్తం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.

ఉలవపాడు పంచాయతీని మోడల్ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు శాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరి, ఎంపీటీసీ యలమందమ్మ, అంచు పోగు వాసు, బొడ్డు ప్రసాద్ తొట్టెంపూడి మాల్యాద్రి చింతల సింగయ్య, దాసరి వెంకటరావు పాలేటి నారాయణస్వామి, సన్ని బోయిన ప్రభావతి జంగాల కోటేశ్వరమ్మ బెల్లంకొండ సుభరత్తమ్మ వాయల జాలమ్మ, కట్టా కృష్ణ, అమ్మనబ్రోలు రమేష్ అమ్మనబ్రోలు మాధవ ఓగోబోయిన యానాది, మాల్యాద్రి కోటు బాలయ్య, జంగాల శివప్రసాద్ ఎస్కే ఖాదర్బాషా ఎస్కే బాబు బడితల శివప్రసాద్ బత్తిన ప్రసాద్ బడితల సాంబయ్య, బెల్లం కృష్ణమోహన్ పోలుబోయిన శ్రీను, మద్దసాని మహేంద్ర మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం వ్యక్తి దుర్మరణం



**పొదిలి, పెన్ పవర్, జూలై 12**

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన శనివారం నాడు జరిగింది ఈ సంఘటన పొదిలి-ఒంగోలు రహదారి లోని అగ్రహారం సమీపంలో జరిగింది మర్రిపూడి మండలం శివరాయిని పేట గ్రామానికి చెందిన ఎం నెహేమియా అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై పొదిలి నుండి వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సు ఢీకొంది ఈ ప్రమాదంలో నెహె మియా అక్కడికక్కడే దుర్మరణం చెందాడు సమాచారం తెలుసుకున్న పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు సంఘటన స్థలాన్ని చేరుకొని, ప్రమాదం జరిగి న తీరుతెన్నుల గురించి పరిశీలించారు ఈ సంఘటనపై పొదిలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నారు.

# సోషల్ మీడియా అధ్యకుడు మర్రి రాజు పుట్టినరోజు వేడుకలు



**పామూరు, పెన్ పవర్, జూలై12**

వైయస్ఆర్ సీపీ కనిగిరి నియోజకవర్గం సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు పుట్టినరోజు సందర్భంగా వైసిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, దద్దాల నారాయణ యాదవ్ గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, వై.వి. సాయి కిరణ్, షేక్ చాంద్ బాష, షేక్ గయాజ్, గట్ల విజయభాస్కర్ రెడ్డి లు మర్రి రాజు ను దుశ్శాలువతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ నందు ఉచిత శిక్షణ

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 12**



ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత యువకులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ నందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లుగా రూడ్ సెట్ సంస్థ డైరెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 22వ తేదీ నుండి ఆగస్టు 20వ తేదీ వరకు 30 రోజులు ఒంగోలులో శిక్షణ ఇస్తామన్నారు. 18 ఏళ్ల నుండి 45 ఏళ్ల లోపు యువకులు తమ వివరాలతో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి, సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గలవారు ఈ ఫోన్ 9573363141 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# వైస్ ఎంపీపీ షేక్ రసీదు ను పరామర్శించిన ఇంచార్జి దద్దాల, గంగసాని

**పామూరు, పెన్ పవర్, జూలై12**

పట్టణ వైసీపీ 3వ ఎంపీటీసీ వైస్ ఎంపిపి షేక్ రషీద్ ఇటీవల షుగర్ వలన కాలి వెళ్ళు తీసివేయడం కారణంగా ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తీసుకొని కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, గంగసాని హుస్సేన్ రెడ్డి, వై.వి. సాయికిరణ్ , షేక్ చాంద్ బాషా, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, షేక్ గయాజ్ భాష, షేక్, చాంద్ బాషా, బారా షరీఫ్, గాయకవాడ సుభాషిని, పద్మ , రసూల్, శ్రీరామ శ్రీనివాసులు, చెనికల శ్రీనివాసులు, పిన్నిక రత్తయ్య లు పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు ఆరాతీసి త్వరగా కోలుకోవాలని దద్దాల ఆకాంక్షించారు.



## పొదిలిలో చురుగ్గా సుపరిపాలనలో

# తొలి అడుగు కార్యక్రమం





**పొదిలి, పెన్ పవర్, జూలై 12**

పొదిలి లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చురుగ్గా జరుగుతోంది ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి




పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు కార్యక్రమాన్ని అట్టహాసంగా సాగిస్తున్నారు అలాగే తమ తమ పరిధిలోని ఇండ్ల వద్దకు వెళ్లి ఏడాది పాలనలో రాష్ట్రంలోని తెలుగుదేశ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను అందజేస్తున్నారు ఈ కార్యక్రమం పట్ల శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధాసక్తులు చూపిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళుతున్నారు దీంతో పొదిలి ప్రాంతంలో ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగుతోంది.

## రాష్ట్రస్థాయి బండలాగుడు పందెం పోటీలలో

# ప్రథమ స్థానంలో నిలిచిన వేటపాలెం ఎద్దులు

*బాదినేనిపల్లి గ్రామంలో ఆనందోత్సవాలతో సాగిన బండ లాగుడు పందెం పోటీలు.*

*4 విజేతలకు నగదు బహుముల అందించి అభినందించిన నిర్వాహకులు.*



**కొమరోలు పెన్ పవర్ జూలై 12**

కొమరోలు మండలం బాదినేని పల్లె గ్రామంలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి బండలాగుడు పందెం పోటీలలో బాపట్ల జిల్లా, వేటపాలెం నకు చెందిన అత్తోట శిరీష చౌదరి, శివరామకృష్ణ చౌదరి లకు చెందిన ఎద్దులు 5646.06 అడుగుల దూరం లాగి ప్రథమ విజేతగా నిలిచాయి ఎద్దుల యజమానులకు 50 వేల రూపాయలు నగదు బహుమతి నిర్వాహకులు కామూరి బ్రదర్స్ అందజేశారు. వైయస్సార్ కడప జిల్లా బాలయ్య గారి పల్లె గ్రామానికి చెందిన షేక్ మహిమున్న మల్లెల మరియు విష్ణువర్ధన్ రెడ్డి లకు చెందిన ఎద్దులు 5230 అడుగుల దూరం లాగి ద్వితీయ స్థానంలో నిలిచి 40 వేల రూపాయల నగదు బహుమతిని అందుకున్నాయి. నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన బోరెడ్డి కేశవరెడ్డి ఎద్దులు 5123 .06 అడుగుల దూరం లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. ఆమెరకు 30,000 రూపాయలను కైవసం చేసుకున్నాయి. కడప జిల్లా తాడికోట్ల గ్రామానికి చెందిన లక్ష్మీ రెడ్డి కాజీపేట మరియు వెంకట్రాంరెడ్డి ఎద్దులు 5021.07 అడుగుల దూరం లాగి నాలుగో స్థానంలో నిలిచి ,20వేల రూపాయల నగదు బహుమతిని పొందాయి. నంద్యాల జిల్లా వనికం దిన్నె గ్రామానికి చెందిన పెద్ద సరబయ్య ఎద్దులు 4800 అడుగుల దూరంలోకి ఐదో స్థానంలో నిలిచి 15000 నగదు బహుమతి పొందాయి. ప్రకాశం జిల్లా ఎర్రబాలెం గ్రామానికి చెందిన హేమలత నాయుడు ఎద్దులు 4066.07 అడుగుల దూరంలోకి ఆరో స్థానానికి ఎంపికై 10000 రూపాయల నగదును పొందాయి. కడప జిల్లా తెల్లపాడు గ్రామానికి చెందిన ఖాసిం బుల్స్ పొదిలి మరియు జయన్న ఎద్దులు 3400 అడుగులు దూరంలాగి ఏడవ స్థానానికి ఎంపికై ఐదు వేల రూపాయల నగదును పొందాయి. ఎద్దుల విజేతలను ఆ గ్రామ పెద్దలు పోటీల నిర్వాహకులు అభినందించారు.

# ఆక్విడక్ట్ పనులను పరిశీలిస్తున్న డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్, టిడిపి నాయకులు





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 12**

మండల కేంద్రమైన భట్టిప్రోలు సమీపంలో ఉన్న వెల్లటూరు ఛానల్ ఆక్విడక్ట్ పనులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాన్ని మురళీధర్ రావులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం లోని నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలంతో పాటు వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు కాలువపై రూ 10 కోట్ల 75 లక్షల నిధులతో నిర్మిస్తున్న అక్విడెక్ట్ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సకాలంలో నీరు అందించే విధంగా పనులు త్వరగా పూర్తి చేయలన్నారు. ఈ మేరకు కాంట్రాక్టరుకు తెలియ జేశారు. రానున్న ఖరీఫ్ సీజన్ కు రైతులు సాగునీటికి ఇబ్బందులు పడకుండా త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

# ఇరిగేషన్ అధికారులతో సమావేశం



**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 11**

పెడన నియోజవర్గంలో రైతుల ఎదుర్కొంటున్న నీటి సమస్యపై ఇరిగేషన్ ఈ ఈ, డి ఈ, జె ఈ, లతో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యాలయంలో శనివారం పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత. కృష్ణ ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్లవల్లేరు లాకులు ద్వారా వచ్చే పంట నీరును సక్రమంగా అందించాలని, దిగువ ప్రాంతమైన కృత్తివెన్ను మండలానికి పూర్తిస్థాయిలో నీరు అందించి రైతులను ఆదుకోవాలని అలాగే మల్లేశ్వరం వంతెన దగ్గర 5 అడుగులు నీరు వచ్చేలా మెయింటెన్ చేయాలని ఎమ్మెల్యే అధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో డిసి చైర్మన్లు నీటి సంఘం అధ్యక్షులు మరియు మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి మోసాలను ఎండగడదాం

**విమర్శలకు ప్రతి విమర్శలతో సమాధానం చెప్పాలి**

**దాడులు చేయడం మంచి పద్ధతి కాదు**

**కూటమి ఏడాది పాలనలో**

**రాష్ట్ర ప్రజలంతా మోసపోయారు**

**ప్రభుత్వ వైఫల్యాలు మోసాలను**

**ప్రజల్లోకి తీసుకెళ్తాం**

**వైయస్సార్సీపీ విస్తృత సమావేశంలో పాల్గొన్న**

**బూచేపల్లి,అన్నా,బత్తుల,జంకే, వెన్న హనుమారెడ్డి**

















**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 12**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్టా అని ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం స్థానిక బి కన్వెన్షన్ హాల్ లో వైఎస్ఆర్ సీపీ విస్తృతస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, 18 ఏళ్లు దాటిన యువతులకు ప్రతినెల 1500 , ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు, ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగ భృతి, ఏడాదికి ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలిండర్లు పంపిణీ అని చెప్పిన చంద్రబాబు ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు నారా చంద్రబాబునాయుడు, సంవత్సరం కాలం అధికారంలో ఉండి మెనిఫెస్టోలో చెప్పిన ఏ హామిని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని వెంకాయమ్మ తెలిపారు. పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో నేను, జిల్లా స్థాయిలో శివప్రసాద్ రెడ్డి, రాష్ట్ర స్థాయిలో జగన్ అండగా ఉంటారన్నారు. వైయస్ జగన్ ప్రారంభించిన పనులకు ఇప్పుడు మరల ప్రారంభిస్తున్నారని అన్నారు. అంతా చంద్రబాబు చేస్తున్నట్లు వ్యవహించడం సరైనది కాదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గానికి అభివృద్ధి పనులు ఏమి తీసుకువచ్చారో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలని ప్రశ్నించారు. పొదిలికి జగన్ పొగాకు రైతుల కోసం వస్తే జనాభా ఆదరణ చూసి టిడిపి జీనించుకోలేక పోయిందన్నారు. వైయస్సార్ సిపి కార్యకర్తలపై దాడి చేసి వారిపై కేసులు నమోదు చేయడం దారుణం అన్నారు. ఆ సంఘటనలో అన్యాయంగా వైసీపీ కార్యకర్తలను జైలు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తల కోసం ఇందాకైనా పోతామని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు బ్రహ్మానంద రెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, జిల్లా వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు వెన్న హనుమారెడ్డి లు మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో తిరిగి వైయస్ జగన్ ని ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. 2.0 లో కార్యకర్తలందరికీ అండగా జగన్మోహన్ రెడ్డి ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచట పాలనపై ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మ్యాజిక్ ఆర్ట్స్ అండ్ యూనివర్సిటీ అవార్డుల ప్రధానోత్సవం -డాక్టర్ సురేష్ బాబు





**పెన్ పవర్, గుంటూరు, జూలై 12**

ఫరీదాబాద్ మ్యాజిక్ ఆర్ట్స్ అండ్ యూనివర్సిటీ అవార్డు ప్రధాన ఉత్సవానికి 18 వ సారి ముఖ్య అతిథిగా గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ సురేష్ బాబు తదితరులు చైర్మన్ డాక్టర్ సి పి యాదవ్ తదితరులు అవార్డుల ప్రధాన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుండి అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది. అవార్డు తీసుకున్న ప్రతి ఒక్కరు సమాజంలో మరింత పేరు ప్రతిష్టలు సమాజ సేవ చేస్తూ అందరికీ సహాయ సహకారాలు అందిస్తూ నేడు జీవన విధానంలో జరుగుతున్న మార్పులు సమాజంలో నేడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కొన్ని సంస్థలు ఎలాంటి అనుమతులు లేకుండా అవార్డుల కార్యక్రమాలు నిర్వహించడం బాధాకరం దురదృష్టకరం ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సమాజం లో మరింత బాధ్యతగా వ్యవహరిస్తూ మరిన్ని అవార్డులు ఉన్నత స్థానాలు చేరుకోవాలని తెలియజేస్తూ అవార్డుల కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ వీక్షిస్తున్న అందరికీ మ్యాజిక్ ఆర్ట్స్ అండ్ యూనివర్సిటీ యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ అవార్డుల ప్రధానోత్సవానికి రావడం ఎంతో గర్వకారణం ఆనందంగా ఉందని తాను 2022 అవార్డులు ప్రధాన ఉత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారి తో కలిసి ముఖ్యఅతిథిగా రావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది బాధ్యతలు మరింత తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన డాక్టర్ సి పి యాదవ్ కి డా రాజేంద్ర సైనీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయుచున్నాను.

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే మాకు న్యాయం జరిగింది

**మున్సిపల్ ఉద్యోగులు..**

**ప్రత్తిపాటి పుల్లారావుకు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ ఉద్యోగులు..**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 12:**

మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవుట్సోర్సింగ్ కుంభకోణం కేసులో సస్పెండ్ అయిన కొందరు మున్సిపల్ అధికారులు తిరిగి విధుల్లో చేరారు. పురపాలక శాఖ ఉన్నతాధికారులు వారి సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంలో తమకు పూర్తి సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు మున్సిపల్ ఉద్యోగులు శాలువ కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా, ఉద్యోగుల సమస్యను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లి, దాని పరిష్కారానికి కృషి చేసిన 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలికి కూడా ఉద్యోగులు మరియు ఎమ్మెల్యే ప్రత్తిపాటి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గారు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే మాకు న్యాయం జరిగిందని తెలిపారు, తిరిగి విధుల్లో చేరడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ షేక్ బేరింగ్ మౌలాలి. మున్సిపల్ ఉద్యోగులు షేక్ అబ్దుల్ ఖాదర్. జమీర్. రమేష్ తదితరులు ఉన్నారు.

## కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ల నియామక పత్రాలను అందించిన ఎమ్మెల్యే డా.అరవింద బాబు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూలై 12**

నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన వివిధ కోఆపరేటివ్ సొసైటీల కొత్త చైర్మన్లు మరియు మెంబర్లకు శనివారం అధికారికంగా నియామక పత్రాలు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డా?? చదలవాడ అరవింద బాబు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. లింగంగుంట్ల కోపరేటివ్ సొసైటీ చైర్మన్: కన్యధార రాజు, మెంబర్లు: ఎస్.జి బాషా, శుద్ధపల్లి నవీన్. జొన్నలగడ్డ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్: ఎర్రం రాంబాబు, మెంబర్లు: దుగ్గి బాబురావు, ముప్పాళ్ల వెంకట నరసింహారావు. ఇక్కుర్రు కోపరేటివ్ సొసైటీ చైర్మన్: కొల్లి వెంకటేశ్వర్లు,మెంబర్లు: చెరుకూరి కావేరి, కుంభా పొలయ్య. విప్పర్ల కోపరేటివ్ సొసైటీ చైర్మన్: జల్లిపల్లి శేషమ్మ, మెంబర్లు: యమర్తి అంజలీదేవి, గంగవరపు శ్రీనివాసరెడ్డి. సంతగుడిపాడు కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్: పొనుగోటి శ్రీనివాసరావు, మెంబర్లు: మోదుగుల కొండలు, కల్లూరి ఆంజనేయులు. బుచ్చిపాపనపాలెం కోపరేటివ్ సొసైటీ చైర్మన్: సూరాబత్తుల రామారావు, మెంబర్లు: మలే కొండారెడ్డి, బండారు పిచ్చమ్మ. రొంపిచర్ల కోపరేటివ్ సొసైటీ చైర్మన్: పల్లెల వెంకటరత్నారెడ్డి, మెంబర్లు: వీరవల్లి సుబ్బయ్య, ఇంటూరి రాజశేఖరరెడ్డి, అన్నవరం కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్: కుందేటి రామబ్రహ్మం, మెంబర్లు: కామినేని వెంకట రంగారావు, గుండపనేని కోటేశ్వరరావు. సుబ్బయ్యపాలెం కోపరేటివ్ సొసైటీ చైర్మన్: ఇంటూరి వెంకట ప్రసాద్, మెంబర్లు: పోనుగోటి పద్మజ, రోతు బ్రహ్మయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ “గ్రామీణ అభివృద్ధిలో కోపరేటివ్ సొసైటీల పాత్ర ఎంతో కీలకం అన్నారు. కొత్తగా నియమితులైన సొసైటీ ప్రతినిధులు సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు సొసైటీ నెంబర్స్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు





**పెన్ పవర్, నరసరావుపేట ప్రతినిధి, జులై 12**

నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా”చదలవాడ అరవింద బాబు శనివారం పట్టణంలోని స్థానిక 3వ వార్డు నందు పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సైడ్ కాలువల లోని పూడికను తీశారు. వార్డు నాయకులతో కలిసి స్థానికులను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొట్ట కిరణ్ కుమార్, అంకమ్మ చౌదరి, బి క్రాంతి, శానిటరీ ఇన్స్పెక్టర్ రమాదేవి, కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టిడిపి లక్ష్యం



**కందుకూరు పెన్ పవర్, జూలై 12**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టిడిపి లక్ష్యమని టిడిపి నాయకులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అన్ని పథకాలు అందుతున్నాయా లేదా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు గ్రామ పార్టీ అధ్యక్షులు వంకదారి శ్రీనివాసులు గ్రామ నాయకులు వీరారెడ్డి మాలకొండ రెడ్డి మోహన్ రెడ్డి వంకదారి శ్రీను శ్రీరాములు శ్రీనివాసులు రెడ్డి రమణారెడ్డి నర్సింగరావు సుబ్బారెడ్డి గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు . కందుకూరు మండల్ నాయకులు గుళ్ళ శ్రీనివాసులు, తిరుపతి స్వామి, రెబ్బవరపు మాల్యాద్రి, రావుల రవి, ఈదర నరసయ్య, రాయపాటి శ్రీనివాసులు, బైరపనేని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం



**కందుకూరు పెన్ పవర్, జూలై 12**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 22 వార్డు సుల్తాన్ మొ హిద్దీన్ నగర్ లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని కూటమి ప్రభుత్వం మీద వారి అభిప్రాయాలను సేకరించి నమోదు చేశారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, పెన్షన్లు సకాలంలో అందుతున్నాయని ప్రజలు వారి సంతోషాన్ని తెలియజేశారు. మన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు షేక్ రఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలన చంద్రబాబు తోనే సాధ్యం

## టిడిపి నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు

**కందుకూరు పెన్ పవర్, జూలై 12**

సుపరిపాలన చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని టిడిపి సీనియర్ నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఓగూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అన్ని పథకాలు అందుతున్నాయా లేదా ప్రజల నుంచి సమాచారం ఈ కార్యక్రమంలో నాయకులు బోగినేని వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్లు, చల్లా కొండయ్య, చల్లా సురేష్, చల్లా ఆంజనేయులు, దివి సుబ్బారావు, చల్లా మహేంద్ర, చల్లా శివరాం, కుందురు భాస్కర్, భోగినేనిమణి తదితరులు పాల్గొన్నారు.





# మెగాస్టార్ చిరంజీవిని కలిసిన బడేవారిపాలెం వాసి బొమ్మల చిరంజీవి

## నా జీవితం ధన్యమైంది బొమ్మల చిరంజీవి







**కందుకూరు పెన్ పవర్, జూలై 12**

తన అభిమాన నటుడు మెగాస్టార్ చిరంజీవి ని కలవడం, చిరంజీవి తనతో రెండు గంటలు గడపటం తన జీవితంలో మధుర క్షణాలని, తన జీవితం ధన్యమైందని బడే వారి పాలెం గ్రామానికి చెందిన బొమ్మల చిరంజీవి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎప్పటినుంచో తన అభిమాన నటునైనా మెగాస్టార్ చిరంజీవిని ఎలాగైనా కలవాలని సంకల్పం బొమ్మల చిరంజీవి కల శనివారం నెరవేరింది. తన నూతన గృహప్రవేశం రోజున దేవుని చిత్రపటానికి బదులు తన ఇష్ట దైవమైన మెగాస్టార్ చిరంజీవి ఫోటో పెట్టుకుని గృహప్రవేశం చేసిన వీరాభిమాని బొమ్మల చిరంజీవి. అటువంటి చిరంజీవి ఈరోజు హైదరాబాదులో సినీ నటుడు చిరంజీవి ఇంట్లో వారిని కలవడం వారితో సుమారు రెండు గంటల పాటు సినీ నటుడు చిరంజీవి గడిపాడు. కొన్ని అనారోగ్య కారణాల వలన బొమ్మల చిరంజీవి భార్యకు కాళు సచ్చుబడిపోవడంతో వీల్ చైర్ లోనే తన అభిమాన నటుడు చిరంజీవి వద్దకు తీసుకెళ్లాడు. తాను చిరంజీవి లాగా ప్రతిపాటకి వేసిన డాన్స్ ను చిరంజీవికి చూపించారు. మెగాస్టార్ చిరంజీవి బొమ్మల చిరంజీవిని అభినందించాడు. అనంతరం వారి కుటుంబ సభ్యులన బొమ్మల చిరంజీవి తండ్రి, వారి కూతురుతో సినీ నటుడు చిరంజీవి ఫోటో దిగి గుర్తుగా బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మల చిరంజీవి మాట్లాడుతూ తన ఇష్టదైవమైన సినీ నటుడు చిరంజీవిని కలవడం తన జీవితంలో మరుపురాని సంఘటన అని, తన జన్మ దన్యమైందని ఆనందభాష్పాలు కార్చాడు. ఈ కార్యక్రమంలో పోనుగోటి రాజా, బీరకాయల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వీడే మన వారసుడు సినిమా సక్సెస్ కావాలి

## పట్టణ ఎస్ఐ శివ నాగరాజు





**కందుకూరు పెన్ పవర్, జూలై 12**

కందుకూరు ప్రాంతం వాసి తీసిన వీడే మన వారసుడు సినిమా విజయవంతం కావాలని పట్టణ ఎస్ ఐ శివ నాగరాజు అన్నారు. శనివారం పట్టణంలోని ఆదిత్య గ్రాండ్ రెస్టారెంట్లో ఈనెల 18న విడుదలతున్న సందర్భంగా సినీ ప్రమోషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శివ నాగరాజు మాట్లాడుతూ సినిమాతో పాటు మంచి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఉప్పు రమేష్ ను అభినందించారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదం జరిగినప్పుడు తలకు తీవ్ర గాయాలు కావడంతో అనేకమంది చనిపోతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సినిమా విజయవంతం కావాలని ఉప్పు రమేష్ కు సినిమా యూనిట్ సభ్యులందరికీ శివ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్మాత, దర్శకుడు, హీరో రమేష్ మాట్లాడుతూ డబ్బు సంపాదన కోసం సినిమా రంగంలోకి రాలేదని తన ద్వారా సమాజానికి మంచి జరగాలని ఉద్దేశంతో సినిమా తీసినట్లు తెలిపారు. సినిమాలో ముఖ్యంగా మూడు అంశాలను ప్రస్తావించినట్లు తెలిపారు.రైతుల కష్టాలు, బాల్యవివాహాలు, విద్యార్థుల చెడు ప్రవర్తన కు ఎలా ఆకర్షితులవుతున్నారు అనే అంశాలను ప్రధానంగా ప్రస్తావించినట్లు తెలిపారు. మా సినిమా ద్వారా సమాజానికి మంచి మెసేజ్ ఇవ్వాలని ఉద్దేశంతో సినిమా తీసినట్లు తెలిపారు. సినిమా ను కందుకూరు, సింగమనేని పల్లె, కోవూరు ప్రాంతాలలో సినిమా తీసినట్లు తెలిపారు.ఈనెల 18వ తేదీన కందుకూరులోని కోటేశ్వర థియేటర్, పోకూరు, గుడ్లూరు థియేటర్లలో సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. నటుడు ఆనంద్ భారతి మాట్లాడుతూ ఈ సినిమాను తాను చూశానని ఎలాంటి అనుభవం లేకుండా ఉప్పు రమేష్ ఈ సినిమా తీయడం ఆశ్చర్యానికి గురి చేసిందని సినిమా చాలా బాగా వచ్చిందని అన్నారు. ఈ సినిమాలో తాను కూడా ఒక క్యారెక్టర్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు శర్వాణిమోహన్, కిషోర్, వెంకటేష్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని చదువు కోసం ఎమ్మెల్యే ఇంటూరి ఆర్థిక సహాయం

## 25 వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థి అర్షియాజ్ కు అందజేత

**కందుకూరు పెన్ పవర్, జూలై 12**



మండలంలోని ఓగూరు గ్రామానికి చెందిన పేద విద్యార్థిని షేక్ అర్షియాజ్‌కు చదువుకు 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు.ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థిని అర్షియాజ్, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతిలో 600కి 577 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానం పొందింది. ఆమె ప్రతిభకు గుర్తింపు లభించి నూజివీడు ట్రిబుల్ ఐటీలో ఉచిత సీటు లభించింది. కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండడంతో చదువును కొనసాగించలేని పరిస్థితిని గుర్తించిన ఎంబీఏ నాగూర్ బాబు, ఇస్లాం దూదేకుల కమిటీ (కువైట్-ఇండియా, రాజంపేట) వారి ద్వారా విద్యార్థి చదువు కొరకు 25,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి చేతుల మీదుగా కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యార్థికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం అందించిన ఇస్లాం దూదేకుల కమిటీ సభ్యులను అభినందించారు. విద్యార్థి అర్షియాజ్ చదువు కోసం ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. విద్యార్థిని అర్షియాజ్ మాట్లాడుతూ, ఈ ఆర్థిక సహాయం నా ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, నాకు సహాయం చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి, ఇస్లాం దూదేకుల కమిటీ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంబీఏ నాగూర్ బాబు, నరసింహారావు, రామకృష్ణ, జిల్లెలముడి మస్తాన్, ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యానికి ప్రాణవాయువుగా సీఎం రిలీఫ్ ఫండ్-ఎమ్మెల్యే నజీర్



**పెన్ పవర్, గుంటూరు, జులై: 12**

అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన అభాగ్యులకు ఆపన హస్తంగా మారిన సీఎం రిలీఫ్ ఫండ్ తోడై నిలిచింది అనారోగ్యంతో అనుకొని ఆపద చుట్టముడితే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నజీర్ రూపంలో తమ కష్టం తీరిందని రాష్ట్రానికే కాకుండా ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటూ పేదల పెన్నిధిగా మారారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి అనారోగ్యానికి ప్రాణవాయువుగా సీఎం రిలీఫ్ ఫండ్ కాపాడుతుందని వారి కుటుంబాల్లో తిరిగి సంతోషాన్ని చూస్తున్నామని తెలియజేశారు. 12వ డివిజన్ కూటమి ప్రెసిడెంట్స్ కొణిదె దుర్గాప్రసాద్ మరియు అబ్దుల్ సలీం మాట్లాడుతూ 12వ డివిజన్ మోడల్ డివిజన్ గా ఉంచడంతోపాటు ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే ఎటువంటి సమస్య ఉన్న ముందుండి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు 12వ డివిజన్లో పలువురికి ఎమ్మెల్యే నజీర్ చేతుల మీదగా చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీస్, టిడిపి సీనియర్ నాయకులు జాదాబాయ్, అన్వర్, జనసేన వైస్ ప్రెసిడెంట్ ఫయాజ్, సెక్రెటరీ శివసుందర్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇంటి నివేశ స్థలం మంజూరుకి సచివాలయంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.. తాసిల్దార్ జె విజయశ్రీ

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 12**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్ లో భాగంగా ఇంటి నివేశ స్థలం లేని నిరుపేదలందరూ కూడా మీ గ్రామ సచివాలయం ద్వారా ఇంటిని వేశన స్థలము మంజూరు కై అర్జీని దాఖలు పరుచుకోవాల్సిందిగా ఎడ్లపాడు మండల తహసీల్దార్ విజయశ్రీ ఒక ప్రకటన లో ప్రజలను కోరారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటి స్థలం లేని వారు ఇంటి స్థలం కోసం అర్జితోపాటు కుటుంబమునకు జారీ కాబడిన రేషన్ కార్డు, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను జతపరచవలసినది గా ఆమె తెలియజేశారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# రూ 7 లక్షల 54 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఆనందబాబు





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 12**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన వేములపల్లి ఫణి రత్న కిషోర్,చుండూరు మండలం చుండూరు గ్రామానికి చెందిన గొర్రెపాటి వెంకట రెడ్డి లు అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్సలు చేఇంచు కున్నారు.చికిత్సల కోసం అయిన; బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి; పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో వేములపల్లి ఫణి రత్న కిషోర్ కు రూ 5,84,682 లు గొర్రెపాటి వెంకట రెడ్డి కి రూ 1,69,417 లు మొత్తం రూ 7,54,099 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు; చెక్కుల రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు శనివారం అందించారు.

పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

# పేదల ఆరోగ్యం... ఆనందమే ప్రత్తిపాటి ఫౌండేషన్‌కు ముఖ్యం

**పలు ఆసుపత్రులతో కలిసి ప్రత్తిపాటి ఫౌండేషన్ పేదలకు నాణ్యమైన వైద్యసేవలు ఉచితంగా అందిస్తోంది : ప్రత్తిపాటి**

**36 ఉచిత వైద్యశిబిరాలతో లక్షలమందికి కంటిచూపు, ఇతర వైద్యసేవలు అందించింది : ప్రత్తిపాటి**

**త్వరలో తిరుపతి బర్డ్స్ ఆసుపత్రితో కలిసి కీళ్ల మార్పిడి వైద్యశిబిరం నిర్వహించనుంది : ప్రత్తిపాటి**

**వ్యాపారవేత్త అరవిందకుమార్ సాయంతో 42 రకాల వైద్యపరీక్షలుచేసే అత్యాధునిక యంత్రాన్ని తాజాగా ప్రజలకోసం అందుబాటులోకి తీసుకొచ్చింది :ప్రత్తిపాటి**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 12:**

ప్రజలకు మెరుగైన కంటివైద్యం అందించించాలన్న సదాశయంతో ప్రభుత్వం కొన్ని వైద్యసంస్థలతో కలిసి మెరుగైన వైద్యసేవలు అందిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శంకర్ నేత్రాలయం వంటి ఆసుపత్రులు ప్రజలకు అందించే సేవల్లో ప్రభుత్వ తోడ్పాటు కూడా ఉందన్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకునే ఒక్కో వ్యక్తికి ప్రభుత్వం రూ.2వేల ఆర్థిక సాయం అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన 36వ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి, 35వ వైద్యశిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచిత కళ్లద్దాలు అందించారు. అనంతరం దండమూడి హెల్త్ ఆఫీస్ సర్వీస్ (డీ.హెచ్.ఓ.ఎస్) వారు అందుబాటులోకి తీసుకొచ్చిన అధునాతన వైద్యపరీక్షల యంత్రాన్ని ప్రత్తిపాటి లాంఛనంగా ప్రారంభించారు. యంత్రంతో 42 రకాల వైద్యపరీక్షలు చేయవచ్చని, అతి తక్కువఖర్చుతోనే ప్రజలకు పరీక్షలు నిర్వహిస్తామని డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్ దండమూడి అరవింద్ కుమార్, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి తెలియచేశారు. పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేసే సాయంలో కొన్ని స్వచ్ఛందసంస్థలు.. దాతలు భాగస్వాములు కావడం నిజంగా అభినందనీయమన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఇప్పటివరకు శంకర్ నేత్రాలయం, మణిపాల్, కిమ్స్, సెంటినీ వంటి వైద్యసంస్థలతో కలిసి 36 వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. కంటి వైద్యశిబిరాల నిర్వహణతోనే ప్రజలకు ఎక్కువగా మేలు జరుగుతుందన్న ప్రత్తిపాటి, కుల..మతాలకు అతీతంగా పేదలకు సేవచేసే భాగ్యం ఫౌండేషన్ కు దక్కడం గొప్ప విషయమన్నారు. ఇకపై ఫౌండేషన్ నిర్వాహకులు ప్రతి 3 నెలలకు ఒక వైద్య శిబిరం నిర్వహిస్తారని ప్రత్తిపాటి చెప్పారు.









**రూ.700లకే 42 రకాల వైద్యపరీక్షలు.... 20 నిమిషాల్లోనే**

త్వరలోనే టీటీడీ ఆధ్వర్యంలోని బర్డ్ ఆసుపత్రితో కలిసి ఉచిత కీళ్లమార్పిడి చికిత్సలు కూడా చేయబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీశ్ నేత్రత్వంలోని బృందం పేదలకు మోకాళ్ల సంబంధిత వైద్యసేవలు అందిస్తుందన్నారు. అరవింద్ కుమార్ 42 రకాల వైద్యపరీక్షలు చేసే యంత్రాన్ని ప్రజలకోసం అందుబాటులోకి తీసుకొచ్చారని, రూ.700లకే అన్నిరకాల వైద్యపరీక్షలు చేయించుకోవచ్చన్నారు. 42 వైద్యపరీక్షల సమాచారం కేవలం 20 నిమిషాల్లోనే రోగుల ఫోన్లకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజల ఆరోగ్యపరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

**ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే నాయకుడు ఉండటం పేట ప్రజల అదృష్టం : అరవింద్ కుమార్ (డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్)**

ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యమనే నాయకుడు మీకు దొరకడం నిజంగా పేట ప్రజల అదృష్టమని, మేం తయారుచేసిన మిషన్ గురించి చెప్పిన వెంటనే ప్రత్తిపాటి సంతోషించారని డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్ అరవింద్ కుమార్ తెలిపారు. అలాంటి మిషన్లు మరిన్ని తయారుచేసి గ్రామీణ ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయాలని ప్రత్తిపాటి చెప్పడం చాలా సంతోషం కలిగించిందని అరవింద్ కుమార్ చెప్పారు. కార్యక్రమంలో శంకర్ ఆసుపత్రి శ్రీనివాసరావు, డాక్టర్ సుధీర్, మాజీ ఎమ్మెల్యే కందిమళ్ళ జయమ్మ, డాక్టర్ ముద్దన రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి కందుల రమణ, కంచర్ల శ్రీనివాసరావు, మారెళ్ళ అప్పారావు, పట్టణ సిఐ రమేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : యార్లగడ్డ

## కృష్ణా డెల్టాకి సకాలంలో సాగునీరు విడుదల చేసాం



**గన్నవరం, పెన్ పవర్, జులై 12**

రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తమ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ గత ఏడాదికాలంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికుల నుండీ అర్జీలు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్న ఆయన వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం బకాయిలను తాము అధికారం చేపట్టిన వెంటనే చెల్లించినట్లు చెప్పారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రైతుల వద్ద నుండి 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, ధాన్యం సొమ్మును నెలలోపు రైతుల అకౌంట్లో జమ చేసినట్లు తెలిపారు. ఏడాది ప్రకృతి అనుకూలించడంతో కృష్ణా డెల్టాకు సకాలంలో సాగునీటిని విడుదల చేశామన్నారు. గత ఐదేళ్లుగా సాగునీటి కాలువల మరమ్మత్తులు చేపట్టకపోవడంతో కాలువలు పూడుకుపోయి రైతులకు సాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతుల ఇబ్బందులను గమనించిన తమ ప్రభుత్వం వర్షాలు ప్రారంభం కావడానికి ముందే పంట కాలువల మరమ్మతులు చేపట్టినట్లు వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో సాగునీటి సంఘాల ద్వారా పంటకాలువల పూడికలు తీయించి సాగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని అర్హత గల రైతులందరికీ ఈ పథకం వర్తింప చేస్తామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు వ్యవసాయ పనిముట్లు, స్ప్రేయర్లు తదితర యంత్ర పరికరాలు రాయితీ పై ఇస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో గ్రామీణ నీటిపారుదల శాఖ ద్వారా ఆధునీకరణ అభివృద్ధి పనులకు ఈ ఏడాది కాలంలో రూ.85 లక్షల ఖర్చు చేసినట్లు వివరించారు. పాడి రైతులకు సహాయం చేయూత నిచ్చేందుకు రూ. 3.26కోట్ల ఖర్చుతో 186 మినీ గోకులం షెడ్లు నిర్మించినట్లు యార్లగడ్డ వివరించారు. నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయాల రాజేశ్వరావు, కొలుసు రవీంద్ర, గొడ్డల చిన్న రామారావు, మండల ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోసూరి వెంకటేష్, అన్నే అంజి బాబు, అన్నే హరి కృష్ణ, మల్లంపాటి బన్ను, మూల్పూరి లక్ష్మి ప్రసాద్, గూడపాటి దుర్గ ప్రసాద్, కోనేరు సందీప్, ముల్పూరి భాను, జస్థి కిషోర్, రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ల సుర్యం, గుడవల్లి నరసయ్య, అల్లా గోపాలకృష్ణ, దొంతు చిన్న, బొప్పన హరికృష్ణ, సర్నాల బాలాజీ, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, కొమ్మరాజు సుధీర్, కసర్నేని రంగబాబు, పుట్ట సురేష్, తంగిరాల శ్రీనివాస్, తెలుగు యూవత నాయకులు పరుచూరి నరేష్, కొసరాజు సాయిరాం, జనసేన నాయకులు చీమాట రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యో నారాయణో హరి

## పిహెచ్ సీ లో సిబ్బంది కొరత నామమాత్రపు వైద్యం





**పెన్ పవర్ కారంపూడి జూలై 12**

వైద్యో నారాయణ హరీ గా కారం పూడి పిహెచ్ సీ సిబ్బంది లేక సతమవుతూ వున్నారు. సిబ్బంది లేక అరకొరగా వుండడంతో పూర్తీ స్తాయి వైద్య సేవలు మండల ప్రజలకు కనుమరుగు అవుతున్నాయి. కారం పూడి వైద్యశాల 24 గంటల వైద్య శాల కావడంతో చుట్టు పక్కల వున్న 24 గ్రామాల ప్రజలు వైద్యశాలకు రావడం పరిపాటిగా మారింది. సిబ్బంది కూడా విధులకు హాజరు కాకపోవడంతో ఉన్నతి అధికారులు కూడా పర్యవేక్షణ కరువైందని చెప్పవచ్చు. కారం పూడి పిహెచ్ సీ సిబ్బండి ఏనాడు అందుబాటులో లేకుండా నామమాత్రపు వైద్యం చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు .శుక్రవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి పిహెచ్ సీ వైద్యశాలకు వచ్చాడు. పూర్తి స్తాయి వైద్యం చేయకుండానే పిహెచ్ సీ కి సంబంధం లేని వ్యక్తులు అరకొర వైద్య సేవలు అందించి గురజాల వైద్య శాలకు తరలించారు. తమ పరిస్థితి ఏమిటి అంటు క్షత గాత్రుడు అవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది మాత్రం తమకు ఏమి తెలియనట్టు ఆలోచలో పడ్డారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి కుమార్ పిహెచ్ సీ లో సిబ్బంది కొరత వున్న మాట వాస్తవమే అని అన్నారు. వైద్య సేవలకు చర్యలు తీసుకుంటాం అని అన్నారు. క్షత గాత్రుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం అని అన్నారు.

## అనారోగ్యానికి ప్రాణవాయువుగా సీఎం రిలీఫ్ ఫండ్ -ఎమ్మెల్యే నజీర్



**పెన్ పవర్, గుంటూరు, జులై: 12**

అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన అభాగ్యులకు ఆపన హస్తంగా మారిన సీఎం రిలీఫ్ ఫండ్ తోడై నిలిచింది అనారోగ్యంతో అనుకొని ఆపద చుట్టముడితే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నజీర్ రూపంలో తమ కష్టం తీరిందని రాష్ట్రానికే కాకుండా ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటూ పేదల పెన్నిధిగా మారారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి అనారోగ్యానికి ప్రాణవాయువుగా సీఎం రిలీఫ్ ఫండ్ కాపాడుతుందని వారి కుటుంబాల్లో తిరిగి సంతోషాన్ని చూస్తున్నామని తెలియజేశారు. 12వ డివిజన్ కూటమి ప్రెసిడెంట్స్ కొణిదె దుర్గాప్రసాద్ మరియు అబ్దుల్ సలీం మాట్లాడుతూ 12వ డివిజన్ మోడల్ డివిజన్ గా ఉంచడంతోపాటు ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే ఎటువంటి సమస్య ఉన్న ముందుండి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు 12వ డివిజన్లో పలువురికి ఎమ్మెల్యే నజీర్ చేతుల మీదగా చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీస్, టిడిపి సీనియర్ నాయకులు జాదాబాయ్, అన్వర్, జనసేన వైస్ ప్రెసిడెంట్ ఫయాజ్, సెక్రెటరీ శివసుందర్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి నివేశ స్థలం మంజూరుకి సచివాలయంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి..

**తాసిల్దార్ జె విజయశ్రీ**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 12**

ఎడ్లపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్ లో భాగంగా ఇంటి నివేశ స్థలం లేని నిరుపేదలందరూ కూడా మీ గ్రామ సచివాలయం ద్వారా ఇంటిని వేశన స్థలము మంజూరు కై అర్జీని దాఖలు పరుచుకోవాల్సిందిగా ఎడ్లపాడు మండల తహసీల్దార్ విజయశ్రీ ఒక ప్రకటన లో ప్రజలను కోరారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటి స్థలం లేని వారు ఇంటి స్థలం కోసం అర్జీతోపాటు కుటుంబమునకు జారీ కాబడిన రేషన్ కార్డు, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను జతపరచవలసినది గా ఆమె తెలియజేశారు.

## లైబ్రరీ సైన్స్ అధ్యాపక సంఘ సర్వ సభ్య సమావేశం

**డొక్కా మాణిక్య వర ప్రసాదరావు**

**పెన్ పవర్, గుంటూరు, జిల్లా 12**

గుంటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు ) నందు లైబ్రరీ సైన్స్ అధ్యాపక సంఘ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా డొక్కా మాణిక్య వర ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సమావేశం లో లైబ్రరీ సైన్స్ అధ్యాపకులకు.. ప్రిన్సిపాల్ గా పదోన్నతులు ఇచ్చిన జిఓ 76 ని 12.3.2024 నుండి అమలు చేయాలనీ 8.7.2025 న హైకోర్టు కాంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ కేసు లో ఇచ్చిన ఆర్డర్ అమలు చేయాలనీ సర్వ సభ్య సమావేశం లో తీర్మానించి, డైరెక్టర్ శ్రీమతి క్రీతికా శుక్లా ని కోరారు. ఈ సమావేశం లో 26 జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో అధ్యాపకులు పాల్గొన్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. తాతారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్. రమేష్ బాబు, సంఘ ఫైనాన్స్ సెక్రటరీ ఎమ్. వెంకట రంగయ్య పాల్గొన్నారు.




# మంచి చేసేవారిని ఆశీర్వదించి మీ జీవితాలు బాగుచేసుకోండి

### గతంలో రూ.4,200కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధిచేసినా కొత్తవారిని నమ్మి నష్టపోయారు

### యడ్లపాడు మండలంలో రోడ్లు కూడా వేయని చరిత్ర మాజీ అవినీతి మంత్రిది.

### రాష్ట్రాభివృద్ధి.. ప్రజలు మెచ్చే సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమన్న పవన్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచించాలి.

### తొలి అడుగులో భాగంగా పలుగ్రామాల్లో రూ.44 లక్షల అభివృద్ధిపనులకు శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 12:**

మంచి చేసేవారిని కాదని.. మిమ్మల్ని ముంచేవారిని నమ్మి గతంలో ఎంతో నష్టపోయారని, మరలా ఆ తప్పులు పునరావృతం కాకుండా ప్రజలు ఒకేమాటపై నిలిచి కూటమిప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. కొండవీడు కోట ఘాట్ రోడ్డు నిర్మించింది చంద్రబాబేనని, కోటను పర్యాటకంగా అభివృద్ధిచేస్తే చిలకలూరిపేట నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. నాలుగేళ్లలో కొండవీడును మరింత అభివృద్ధి చేస్తానని ప్రత్తిపాటి చెప్పారు.

**రూ.44 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు..**

**డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి**

సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా శనివారం ఆయన లింగారావుపాలెం, కోట, సంతపేట, చెంగిజ్ ఖాన్ పేట గ్రామాల్లో పర్యటించారు. తొలుత లింగారావుపాలెంలో దాతల సహాకారంతో ఏర్పాటుచేసిన మంచినీటి ప్లాంట్ ను ప్రారంభించిన ప్రత్తిపాటి రూ.13లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం కోట గ్రామంలో రూ.8లక్షలతో, చెంగిజ్ ఖాన్ పేటలో రూ.23 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపనచేసి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**ఏప్రియల్ నుంచే రూ.4వేల పింఛన్ అందించిన ఘనత కూటమిప్రభుత్వానిది...**

ప్రభుత్వం త్వరలోనే గ్రామాల్లో ఇళ్లులేని పేదలకు ముందుగా స్థలాలు కేటాయించి, తర్వాత ఇళ్ల నిర్మాణం చేపడతుందని ప్రత్తిపాటి చెప్పారు. తల్లికి వందనం సాయం అర్హతకలిగిన ప్రతి తల్లికి అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలోనే అన్నదాతాసుఖీభవ, నిరుద్యోగభృతి కూడా అమల్లోకి రానుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా ఆనందించవచ్చన్నారు. కూటమిప్రభుత్వం ఏర్పడింది మే నెలలో అయినా, ఏప్రియల్ నుంచే ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.4వేల పింఛన్ అందించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలన్న లక్ష్యంతోనే చంద్రబాబు విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారని, ఆయన కష్టాన్ని ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు.

**పవన్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచన చేయాలి..**

జగన్ దెబ్బకు కుదేలైన రాష్ట్రాన్ని, సర్వం కోల్పోయిన ప్రజల్ని కాపాడాలంటే చంద్రబాబుకే సాధ్యమన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ప్రజలు కూడా ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గంలో ముఖ్యంగా యడ్లపాడు మండలంలో రోడ్లు కూడా వేయని గొప్ప చరిత్ర మాజీ అవినీతి మంత్రిదని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. రోడ్ల నిర్మాణంలో అలసత్వాన్ని సహించేది లేదని, అధికారులు.. కాంట్రాక్టర్లు సకాలంలో పనులు పూర్తిచేయకుంటే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. 2014-19 మధ్య నియోజకవర్గ అభివృద్ధికి రూ.4,200కోట్లు టీడీపీ వెచ్చిందని, ప్రజలు పనిచేసేవారిని కాదని, దోచుకునేవారిని నమ్మి ఎంతో నష్టపోయారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అమరావతి, పోలవరం పూర్తిచేసి ఆ ఫలాలు ప్రజలకు అందించాలన్నదే చంద్రబాబు జీవితాశయమని, అలాంటి నాయకుడికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, కందిమల్ల రఘురామారావు, పోపూరి వెంకయ్య, తోకల రాజేష్, సిలార్, దుర్గారావు, సుధీర్, ఏనాదుల భాస్కర్, ఏనాదుల ఆంజనేయులు, మాణిక్యారావు, హఫీజ్, అజర్, నూర్ తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం

### రాచకొండ లక్ష్మయ్య

**పెన్ పవర్, గుంటూరు, జులై: 12**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ రాజధాని పోలవరం కడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు నశిర్ అహ్మద్ సూచనలతో 51 డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి ఆధ్వర్యంలో శ్రీనగర్ 51వ డివిజన్ ప్రెసిడెంట్ బొంతల సాయి పిలుపు మేరకు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం శ్రీనగర్ ఏడో లైన్ లో నిర్వహించడం జరిగింది ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ప్రతి ఒక్కరూ జేజేలు పలుకుతున్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ బడుగు బలహీన వర్గాల పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ తో మహిళలు కు వంటింటి కష్టాలు తొలగిపోయాయి, అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపుతో అవ్వ తాతలు వితంతువులు దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉన్నారని లక్ష్మయ్య తెలిపారు, గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ అండ్ ఎత్తివేసి బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను ఎన్నో విధాలుగా ఇబ్బందులు పెట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద కొన్ని వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగినది,

గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నశిర్ అహ్మద్ ఈ ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అర్హులకు అందరికీ అందివ్వాలని ఎంతో శ్రద్ధతో న్యాయం జరిగేదిశగా మా శాసనసభ్యులు నశిర్ అహ్మద్ ముందుకు వెళుతున్నారని లక్ష్మయ్య తెలిపారు, గత వైసిపి ప్రభుత్వం లో ప్రజల హక్కులను కాలరాశిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగిందని లక్ష్మయ్య తెలిపారు, మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి నియంతృత్వంతో ఈ రాష్ట్ర అభివృద్ధి అధోగతి పాలయిందని లక్ష్మయ్య చెప్పారు ప్రతి ఇంటిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనకు ఆశీస్సులు అందుతున్నాయి, గత వైసిపి





దుర్మార్గం పరిపాలన ఇంటికి వెళ్ళిపోయిందని ప్రజలు ఇప్పుడు ఆనందంగా ఉన్నామని ప్రజల నోటి నుండి వినిపిస్తున్న మాట ఇదే ప్రజలు అంటున్నారు, ఈ కార్యక్రమంలో తొమ్మిదో బూతు ఇన్చార్జి నాగరాజు 40వ బూతు కన్వీనర్ మాధవరావు 51డివిజన్ కార్యదర్శి రామకృష్ణ 51 వ డివిజన్ సెక్రెటరీ రాజు 20వ బూతు ఇన్చార్జి గండికోట బాబు 39వ బూతు కో కన్వీనర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు పూర్తిగా తొలగించండి -కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, జూలై 12**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైన్ల నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ చుట్ట గుంట జంక్షన్ నుండి పీకలవాగు వరకు జరుగుతున్న డ్రైన్ నిర్మాణ పనులను, చౌడవరం, జూనం చుండూరు తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధానంగా రోడ్లు, డ్రైన్లు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ఆక్రమణల వలన పనుల్లో జాప్యం జరుగుతుందని, పట్టణ ప్రణాళిక అధికారులు ఆయా ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చుట్టగుంట జంక్షన్ నుండి పీకల వాగు వరకు చేపడుతున్నమేజర్ డ్రైన్ చాలా కీలకమని, మాస్టర్ ప్లాన్ మేరకు ఆక్రమణలు పూర్తిగా తొలగించి పనులు చేపట్టాలని ఆదేశించారు. జూనం చుండూరు, చౌడవరంల్లో పర్యటించి, జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలన్నారు. చుండూరులో స్థానిక హిందూ శ్మశానవాటికలో ప్రహరీ, వాచ్ మెన్ రూమ్, దహనవాటిక నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేసినందున వాటిని తదుపరి ఆమోదానికి పంపాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యల పై ఫిర్యాదులు అందుతున్నాయని, ఆయా ప్రాంతాలలో పారిశుధ్య పనులకు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈలు వెంకటరమణ, సతీష్, ఏసిపి వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ రాజేష్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, రాము దంపతులను గుడివాడ వన్ టౌన్‌కు తరలించిన పోలీసులు...

### నాగవరప్పాడు సెంటర్లో జడ్పీ చైర్మన్ దంపతులను అడ్డుకున్న టిడిపి శ్రేణులు







**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 11**

గుడివాడ కే కన్వెన్షన్ లో జరుగుతున్న వైసీపీ సమావేశంలో పాల్గొనేందుకు గుడివాడ వచ్చిన హారిక దంపతులు. నాగవరప్పాడు సెంటర్లో జడ్పీ చైర్మన్ దంపతులను అడ్డుకున్న టిడిపి శ్రేణులు. సుమారు గంటసేపు పైగా కారులోనే ఉప్పాల హారిక దంపతులు. జడ్పీ చైర్మన్ హారిక పై అసభ్య పదజాలంతో దుర్భాషలాడిన ఆకతాయి. ఆగ్రహంతో ఊగిపోతూ కారులో నుండి దిగే ప్రయత్నం చేసిన భర్త రాము. పోలీస్ బందోబస్తు నడుమ జడ్పీ చైర్మన్ దంపతులను స్టేషన్ కు తరలించిన పోలీసులు. స్టేషన్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కన్నీటి పర్యంతమైన జడ్పీ చైర్మన్ హారిక. మహిళ అని కూడా చూడకుండా తనను దుర్భాషలాడారంటూ ఆవేదన వ్యక్తం చేసిన హారిక. సభ్య సమాజం తలదించుకునేలా గుడివాడలో టిడిపి శ్రేణులు వ్యవహరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన పట్టణ వైసీపీ ఇంచార్జ్ ఉప్పాల రాము.

# ఆ నియోజకవర్గం.. జనసేనదే.. రాసిపెట్టుకోవచ్చట.. !

**హైదరాబాద్ పెన్ పవర్:** అరకు పార్లమెంటు స్థానాన్ని గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కూటమి పార్టీల హవా నడిచినప్పటికీ వైసీపీ దక్కించుకుంది. ఈ నియోజకవర్గంలో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా 6 ఎస్టీలకు రిజర్వ్ చేశారు. ఒకటి మాత్రమే ఎస్సీ వర్గానికి రిజర్వ్ అయింది. ఈ మొత్తం ఏడు నియోజకవర్గాల్లో కేవలం రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాత్రమే వైసిపి గెలవగా ఓవరాల్ గా ఎంపి స్థానాన్ని మాత్రం వైసిపి తన ఖాతాలో వేసుకుంది. ఇక ఇప్పుడున్న పరిస్థితి ఏంటి అనేది గమనిస్తే ప్రస్తుతం అరకు పార్లమెంటు పరిధిలో ఉన్న పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా వంటి ఎస్టి సామాజిక వర్గం అధికంగా ఉన్న ఈ జిల్లాల్లో జనసేన పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.జనసేన నాయకులు తరచుగా అక్కడ పర్యటించడంతోపాటు ఆ పార్టీ అధినేత అక్కడ ఏం జరుగుతుందన్నది వారానికి ఒకసారి ఆరా తీస్తున్నారు. గిరిజనుల సౌకర్యాలు.. గిరిజనుల సమస్యలు.. గిరిజనులకు చేయాల్సిన పనులు వంటి అంశాలపై నిరంతరం పవన్ కళ్యాణ్ దృష్టి పెడుతున్నారు. దీనిని బట్టి అరకు పార్లమెంటుపై జనసేన ఒక విధమైన వ్యూహంతో అడుగులు వేస్తోంది అన్నది స్పష్టంగా తెలుస్తోంది. నిజానికి వైసీపీకి ఎంతో బలమైన ఈ పార్లమెంటు స్థానంలో క్షేత్రస్థాయిలో జనసేన బలపడడం, అదే సమయంలో పనులు కూడా చేస్తుండడం కేవలం మాట మాత్రమే కాకుండా చేతల ద్వారా కూడా గిరిజనులను ఆకర్షించే ప్రయత్నం ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్న దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.కొన్నాళ్ల కిందట రోడ్లు వేయించారు. తర్వాత గిరిజనులకు చెప్పులు పంచారు. ఇటీవల మామిడికాయలు పంపించారు. మనసును హత్తుకునే విధంగా గిరిజన జిల్లాల్లో జనసేన చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దీనిని బట్టి వచ్చే ఎన్నికల్లో అరకు పార్లమెంటు స్థానాన్ని జనసేన దక్కించుకుని కూటమి తరపున పోటీ చేసినా ఆశ్చర్యం లేదనేది స్థానికంగా నాయకులు మధ్య జరుగుతున్న చర్చ. దీంతో వైసిపి ఖాతా నుంచి బలమైన అరకు పార్లమెంటు పోవచ్చు అనేది కూడా వారు చెబుతున్నారు.ంప్రస్తుతం అరకు ఎంపీగా వైసీపీ నాయకురాలు తనూజా రాణి ఉన్నప్పటికీ స్థానికంగా ఎమ్మెల్యేలు మాత్రం ఆమెకు ఏ మాత్రం సహకరించటం లేదనేది అందరికీ తెలిసిన విషయమే. ఇటీవల పార్లమెంటు స్థాయి సమావేశం నిర్వహిస్తే టిడిపి కానీ జనసేన కానీ ఒకరిని కూడా పంపించలేదు. కేవలం ఇద్దరు వైసిపి ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారు. దీంతో సదరు సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండానే ముగించారు. దీనిని బట్టి అరకు పార్లమెంటు స్థానంపై జనసేన గట్టి పట్టుదలతో అడుగులు వేస్తుంది అన్నది స్పష్టం అవుతుంది. వచ్చే ఎన్నికల్లో దీనిని దక్కించుకుని ఏడుకు ఏడు చోట్ల జనసేన నాయకులు పోటీ చేసినా.. ఎంపీ స్థానం నుంచి పోటీ చేసినా ఆశ్చర్యం లేదన్న చర్చ సాగుతోంది.

# పవన్ అమాయకుడు... పాపాల భైరవుడు బాబే !



**హైదరాబాద్ పెన్ పవర్:** పేరుకు టీడీపీ కూటమి ప్రభుత్వం అంటున్నారు కానీ అందులో పెత్తనం అంతా చేసేది ఒక్క టీడీపీయే అని వైసీపీ సీనియర్ నేత మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతే కాదు కూటమి అని పేరు చెబుతూ తన పాపాలను అందరికీ అంటించే ప్రయత్నం బాబు చేస్తున్నారు అని అన్నారు. నిజానికి చూస్తే కూటమి ప్రభుత్వం కాదిది, చంద్రబాబు ప్రభుత్వమే అని ధర్మాన హాట్ కామెంట్స్ చేశారు. పాపాలు అన్నీ చేస్తున్నది చంద్రబాబే అన్నారుఇటీవల వైసీపీ పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసాదరావు మాట్లాడుతూ చంద్రబాబు మీద హాట్ కామెంట్స్ చేశారు. మోసాలు చేయడమే బాబు నైజం అన్నారు. అయినా సరే ఆయనను నమ్మి అధికారం ఇస్తున్నారని చెప్పారు. అలా మోసంతోనో మాయాజాలంతోనో అధికారం సంపాదించడమూ ఒక గొప్పతనమని టీడీపీ క్యాడర్ అంతా సంబరపడుతూ ఉంటుదని ఆయన అన్నారు.ఒక్కోసారి దొంగోడుకి కూడా పేరు వస్తుందని ఊళ్ళో దొంగతనం చేసిన వాడిని కూడా ఆరడుగుల గోడ అవలీలగా దూకేసి దొంగతనం చేశాడురా అని తెలియకుండానే పొగుడుతూంటారని ధర్మాన అన్నారు. బాబుని పొగడడం అలాంటిదే అన్నారు

చంద్రబాబు అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఆయన అన్ని వర్గాలను ఇపుడు మోసం చేస్తున్నారు అని ధర్మాన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ఇచ్చే హామీలతో తమకు సంబంధం లేదని బీజేపీ మొదటే తప్పుకుందని గుర్తు చేశారు. ఇక జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి సైతం ఏ విషయంలోనూ ఇవాల్వ్ మెంట్ లేదని అన్నారు. ఆయన అమాయకుడని ధర్మాన వ్యాఖ్యానించారు.తన రాజకీయం మీద అభద్రతాభావం తోనే పవన్ కళ్యాణ్ చంద్రబాబుని పొగుడుతున్నారే తప్ప మరేమీ కాదని అన్నారు. ఇలా కూటమి ప్రభుత్వంలో మొత్తానికి మొత్తం పెత్తనం చేస్తూ ఏడాదిగా ఏమీ చేయకుండా టీడీపీ మోసం చేస్తోంది అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంగానే దీనిని అందుకే చూడాలని ఆయన కార్యకర్తలకు హితబోధ చేసారు.మరో వైపు చూస్తే అత్యంత వెనకబడిన బీద జిల్లా అయిన శ్రీకాకుళానికి ఏడాది పాలనలో బాబు వేయి కోట్ల రూపాయలు కూడా కేటాయించలేదని ధర్మాన మండిపడ్డారు. ఏపీ వార్షిక బడ్జెట్ రెండు లక్షల కోట్ల రూపాయలుగా ఉంటే ఒక వేయి కోట్లు శ్రీకాకుళం అభివృద్ధికి కేటాయించలేరా అని ఆయన ప్రశ్నించారు. క్యాపిటల్ ఎక్స్ పెండించర్ గా వేయి కోట్లు ఇవ్వలేని ప్రభుత్వంగా టీడీపీ ఉందని ఆయన అన్నారు.మొత్తం మీద చూస్తే చాలా కాలానికి నోరు తెరచినా ఘాటైన విమర్శలే ధర్మాన చంద్రబాబు మీద చేశారు అని అంటున్నారు. బాబు అధికారంలోకి రావడానికి మోసపూరితమైన మాటలు మాయ మాటలే చెబుతున్నారని అయితే మా బాబు ఎలాగోలా అధికారం తెచ్చేస్తాడు అన్నది ఆ పార్టీ క్యాడర్ ధైర్యం అని ధర్మాన చెప్పుకొచ్చారు. ఇక పవన్ ని అమాయకుడు ఆయనని అలా వదిలేయండి అన్ ధర్మాన చెప్పడమే విశేషం.

# ట్రంప్ కి మరో బ్రేకప్ ?

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా రాజకీయ వ్యవస్థను మరోసారి కుదిపేసే పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ట్రంప్ ప్రభుత్వానికి సమీప వర్గంగా భావించే, భారత సంతతికి చెందిన ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తన పదవికి రాజీనామా చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దేశాన్ని షేక్ చేసిన ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారం నేపథ్యంలో.. ఆయన ఈ నిర్ణయం తీసుకునే అవకాశముందని అమెరికా స్థానిక మీడియా ప్రచారం చేస్తోంది.



**ఎప్‌స్టీన్ ఫైల్స్.. రాజకీయ భూకంపం**

జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం వ్యవహారానికి సంబంధించిన "ఎప్‌స్టీన్ ఫైల్స్" అమెరికా వ్యాప్తంగా సంచలనం రేపాయి. ఈ కేసులో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలు కాంటాక్ట్‌లలో ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. విచారణ బాధ్యత ఎఫ్‌బీఐ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డీవోజే) చేతుల్లో ఉన్నప్పటికీ.. దర్యాప్తులో పారదర్శకత లేదని పలువురు అధికారులే విమర్శలు చేస్తున్నారు.

**డాన్ బోంగినో రాజీనామా అంచనా**

ఎఫ్‌బీఐ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న డాన్ బోంగినో ఇటీవల సెలవుపై వెళ్లిన తర్వాత, ఆయన పామ్ బాండీ వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. "బాండీ ఉండగానే తిరిగి విధుల్లోకి రావడం తనకు ఇష్టం లేదని" ఆయన పేర్కొన్నారని కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో బోంగినో రాజీనామా చేస్తే.. కాష్ పటేల్ కూడా అదే బాటలో వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది.

**కాష్ పటేల్ అసంతృప్తి కారణం**

ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కాష్ పటేల్.. పామ్ బాండీ తీరుపై అసంతృప్తిగా ఉన్నారు. ముఖ్యంగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లోని కొన్ని కీలక పత్రాలను విడుదల చేయకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. "పామ్ బాండీ ఉండగానే దర్యాప్తు సరైన దిశగా సాగదనే" భావన కాష్‌లో ఏర్పడిందని స్థానిక జర్నలిస్టులు తెలిపారు.

**ట్రంప్ వర్గాల్లో ఉత్కంఠ**

ఈ పరిణామాలు ట్రంప్ శిబిరంలో తీవ్ర కలకలం రేపాయి. గతంలో ఎలాన్ మస్క్ "బిగ్ బ్యూటిఫుల్ బిల్లు" విషయంలో విభేదాలతో డోజ్ వదిలిన సందర్భం గుర్తుకు వస్తోంది. ఇప్పుడు కాష్ పటేల్ కూడా అదే తరహాలో వ్యవహరిస్తున్నారని అంటున్నారు. ఎఫ్‌బీఐ – డీవోజే వ్యవహారంపై ట్రంప్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం.

**మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (MAGA) శ్రేణుల్లో అసంతృప్తి**

ఇక ట్రంప్ మద్దతుదారులైన MAGA వర్గాలు కూడా ఈ వ్యవహారంపై తీవ్రమైన అసంతృప్తితో ఉన్నాయని తెలుస్తోంది. లారా లూమర్ వంటి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు బాండీపై విమర్శలు గుప్పిస్తున్నారు. పారదర్శకత లోపించిందని, ప్రజలకు నిజాలు తెలియకుండా మౌనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వచ్చాయి.


**కాష్ పటేల్ పరిచయం**

గుజరాత్‌కు చెందిన కుటుంబంలో జన్మించిన కశ్యప్ ప్రమోద్ పటేల్ (కాష్ పటేల్), న్యూయార్క్‌లో 1980లో జన్మించారు. మియామీలో లాయర్‌గా పనిచేసిన ఆయన, ట్రంప్‌కు దగ్గరయ్యి వెహికల్ లీగల్ అడ్వైజర్ హోదాలో పనిచేశారు. 2025 ఫిబ్రవరి 22న ఎఫ్‌బీఐ 9వ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేకత ఏమిటంటే.. ఆయన భగవద్గీత మీద చేయి ఉంచి ప్రమాణం చేశారు.

ఈ క్రమంలో ఎఫ్‌బీఐలో పై స్థాయిలో మార్పులు రావడం ఖాయంగా కనిపిస్తోంది. బోంగినో రాజీనామా చేస్తే.. వెంటనే కాష్ పటేల్ కూడా వెళ్లే అవకాశం కనిపిస్తోంది. ఎఫ్‌బీఐ%–%డీవోజే మధ్య పోరు.. ఎప్‌స్టీన్ ఫైల్స్ నిజంగా ఏమి వెలికి తీయబోతున్నాయన్న ఉత్కంఠను మరింత పెంచుతోంది. పారదర్శకత కోసం పోరాడుతున్నవారికి ఇది ఓ కీలక మలుపు కావచ్చు.

# బండి VS భూమన : తిరుమలపై మరో రచ్చ

**హైదరాబాద్ పెన్ పవర్:** కలియుగ వైకుంఠంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరచూ వివాదాలకు వేదికగా మారుతుండడం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా భక్తులు పవిత్ర స్థలంగా భావించే తిరుమల, ఇటీవలి కాలంలో రాజకీయ వ్యాఖ్యలకు, వివాదాలకు కేంద్ర బిందువుగా మారడం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తోంది. ఈ వివాదాలు తిరుమల పవిత్రతను దెబ్బతీయడంతో పాటు, ప్రజల విశ్వాసాన్ని కూడా బలహీనపరుస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



**బండి సంజయ్ వ్యాఖ్యలతో రాజకీయ వేడి**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తిరుమలలో మరోసారి మత రాజకీయ చర్చను రాజేశాయి. టీటీడీలో వెయ్యి మందికి పైగా అన్యమత ఉద్యోగులు ఉన్నారని, వారిని తక్షణమే తొలగించాలని ఆయన చేసిన ప్రకటన రాజకీయంగా తీవ్ర దుమారానికి దారి తీసింది. ఈ వ్యాఖ్యలు కొందరికి మతపరమైన హక్కులపై దాడిగా కనిపిస్తుండగా, మరికొందరికి ఆలయ పవిత్రత, పరిరక్షణలో భాగంగా అనిపిస్తున్నాయి. మతపరమైన ప్రాతిపదికన ఉద్యోగులను తొలగించాలనే డిమాండ్, మత స్వేచ్ఛపై చర్చను రేకెత్తించింది.

**భూమన కరుణాకర్ రెడ్డి కౌంటర్**

బండి సంజయ్ వ్యాఖ్యలపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. గతంలో టీటీడీ బోర్డు కేవలం 22 మంది అన్యమత ఉద్యోగులను మాత్రమే గుర్తించిందని స్పష్టం చేస్తూ, బండి సంజయ్ చెబుతున్న సంఖ్య పూర్తిగా అసత్యమని ఆరోపించారు. బండి సంజయ్ వ్యాఖ్యలు శ్రీవారి ఆలయ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని, దీని వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని భూమన అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి తెలియకుండానే ఇటువంటి ప్రకటనలు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

**ప్రభుత్వ మౌనంపై విమర్శలు**

బండి సంజయ్ వ్యాఖ్యలు చేసి 24 గంటలు గడుస్తున్నా, టీటీడీ అధికారులు, పాలకమండలి, ప్రభుత్వం కూడా ఎటువంటి స్పందన ఇవ్వకపోవడంపై భూమన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మౌన సమ్మతి అని అభివర్ణిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికార కూటమి ప్రభుత్వమే ఈ వ్యాఖ్యలను సమర్థిస్తుందా అని ఆయన గట్టి ప్రశ్నను సంధించారు. ప్రభుత్వ మౌనం ఈ వివాదాన్ని మరింత తీవ్రతరం చేయడానికి కారణమైందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**వాస్తవ పరిస్థితి ఏమిటి?**

ప్రస్తుతం టీటీడీలో పనిచేస్తున్న ఉద్యోగుల మతపరమైన ప్రాతినిధ్యంపై స్పష్టమైన లెక్కలను ప్రభుత్వం గానీ, టీటీడీ యాజమాన్యం గానీ ప్రజలకు అందుబాటులో ఉంచకపోవడం గందరగోళానికి దారితీస్తోంది. మతాన్ని ఆధారం చేసుకుని ఉద్యోగులపై ప్రశ్నలు లేవనెత్తడం సరైనదేనా? లేక ఆలయ భద్రత, పవిత్రతకు సంబంధించి వాస్తవాలను నిర్ధారించడం అవసరమా? అనే చర్చ కొనసాగుతోంది. ఈ విషయంలో పారదర్శకత లేకపోవడం అపోహలకు తావిస్తోంది.

**భక్తుల ఆందోళన**

ఇలాంటి వివాదాలు దేవస్థానం పవిత్రతను దెబ్బతీయడంతో పాటు, కోట్లాది మంది భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నాయి. తిరుమల అనేది కేవలం ఒక ప్రార్థనా స్థలం కాదని, అది కోట్లాది మంది విశ్వాసానికి, భక్తికి ప్రతీక అన్నది చాలామంది అభిప్రాయం. అక్కడ జరిగే ప్రతి చర్య దేశవ్యాప్తంగా భక్తులపై ప్రభావం చూపుతుంది. తిరుమల వంటి పవిత్ర క్షేత్రాన్ని రాజకీయ వ్యాఖ్యల కేంద్రంగా మార్చకూడదన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.

టీటీడీ యాజమాన్యం, ప్రభుత్వం ఈ వివాదంపై తక్షణమే స్పష్టమైన ప్రకటన చేసి, భక్తుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. మత స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, ఆలయ పవిత్రత, పరిరక్షణను సమతుల్యంగా నిలిపే బాధ్యతను అన్ని వర్గాలూ గుర్తించాలి. పవిత్రమైన పుణ్యక్షేత్రాలను రాజకీయాలకు అతీతంగా ఉంచడం, భక్తుల విశ్వాసాన్ని కాపాడటం అందరి బాధ్యత.

# మొన్న రాజాసింగ్.. నేడు లక్ష్మణ్.. బీజేపీలో రాజుకుంటోందా?

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ బీసీ ముఖ్యమంత్రి హామీ కాకరేపుతోంది. తాజాగా రాజాసింగ్ రాజీనామా, కె. లక్ష్మణ్ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి. బీసీలకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామన్న హామీ నిజంగానే అమలు అవుతుందా లేక కేవలం ఎన్నికల జిమ్మిక్కా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ముఖ్యంగా పార్టీలో అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వకపోవడంపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల విమర్శలు, అంతర్గత కుమ్ములాటలు బీజేపీకి కొత్త తలనొప్పిని తెచ్చిపెట్టాయి.



**బీసీ ముఖ్యమంత్రి హామీ.. ఆచరణలో ఎంతవరకు సాధ్యం?**

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ తెలంగాణలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేస్తామని హామీ ఇచ్చింది. స్వయంగా ప్రధానమంత్రి మోదీ ఈ ప్రకటన చేశారు. రాష్ట్రంలో జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ ఓటర్లను ఆకర్షించేందుకు బీజేపీ వేసిన వ్యూహంగా ఇది కనిపిస్తుంది. కె. లక్ష్మణ్ సైతం ఇతర రాష్ట్రాల్లో బీజేపీ బీసీలను ముఖ్యమంత్రులుగా చేసిందని గుర్తు చేశారు. అయితే ఈ హామీ కేవలం ఎన్నికల కోసమేనా లేక నిజంగానే బీసీలను ముఖ్యమంత్రి చేసే నిబద్ధత బీజేపీకి ఉందా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**రాజాసింగ్ రాజీనామా – అంతర్గత కలహాలకు నిదర్శనమా?**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను రాష్ట్ర బీజేపీ జాతీయ నాయకత్వానికి పంపడం, దానిని జాతీయ నాయకత్వం ఆమోదించడం బీజేపీలో అంతర్గత ఇబ్బందులను స్పష్టం చేస్తుంది. ఈ రాజీనామా వెనుక బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశం ఉందా లేక ఇతర రాజకీయ కారణాలు ఉన్నాయా అనేది ఇంకా స్పష్టత రాలేదు. బీసీ ముఖ్యమంత్రి హామీకి, రాజాసింగ్ రాజీనామాకు నేరుగా సంబంధం ఉందా అనేది కూడా ఇంకా అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ఇది పార్టీలోని పాత, కొత్త నాయకుల మధ్య నెలకొన్న విభేదాలకు నిదర్శనంగా కొందరు విశ్లేషిస్తున్నారు.

**బీజేపీ బీసీ నాయకత్వ చరిత్ర – తెలంగాణలో మలుపులు**

బీజేపీకి బీసీలను ముఖ్యమంత్రులుగా చేసిన చరిత్ర ఉందని కె. లక్ష్మణ్ ఉదహరించారు. ఉత్తరప్రదేశ్‌లో కల్యాణ్ సింగ్, బిహార్‌లో నితీష్ కుమార్ వంటి బీసీ నేతలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. తెలంగాణలో కూడా చలపతిరావు, బండారు దత్తాత్రేయ, బండి సంజయ్ వంటి బీసీ నేతలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించింది. అయితే, తాజాగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీజేపీని బీసీలపై "మొసలి కన్నీరు" కారుస్తోందని, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నాయి.

**బీసీ సామాజిక వర్గంపై ప్రభావం – అసంతృప్తి పెల్లుబుకుతోందా?**

ప్రస్తుతం బీజేపీ అధ్యక్ష పగ్గాలు బీసీలకు ఇవ్వకపోవడం పార్టీలో అంతర్గత ఒత్తిడికి దారితీసినట్లు తెలుస్తోంది. గతంలో ఈటల రాజేందర్, డీకే.అరుణ, ధర్మపురి అర్వింద్ వంటి బీసీ నేతలను ప్రముఖ పదవులకు పరిగణించినప్పటికీ, రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బీసీ నేతను ఎంపిక చేయకపోవడం విమర్శలకు దారితీసింది. ఈ క్రమంలో రాజాసింగ్ రాజీనామా, లక్ష్మణ్ బీసీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు బీజేపీలో ఏం జరుగుతుందన్న చర్చకు దారితీశాయి. బీసీ సామాజిక వర్గంలో కూడా ఈ అంశంపై కొంత అసంతృప్తి నెలకొనే అవకాశం ఉంది.

మొత్తంగా, తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రి హామీ, అంతర్గత రాజకీయాలు రానున్న కాలంలో పార్టీ భవిష్యత్తును ఏ విధంగా ప్రభావితం చేస్తాయో వేచి చూడాలి. బీసీ సామాజిక వర్గాన్ని ఆకట్టుకోవడానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో, పార్టీలోని అంతర్గత విభేదాలను అధిగమించి ముందుకు సాగగలుగుతుందో చూడాలి.

# అప్పటివరకు వైట్ బాల్ సిరీస్ ఆడను..
# క్రికెట్‌కు కమ్మిన్స్ షార్ట్ బ్రేక్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా వన్డే, టెస్ట్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ క్రికెట్ కు చిన్న బ్రేక్ ఇవ్వబోతున్నాడు. కొన్ని నెలల పాటు క్రికెట్ కు దూరంగా ఉండాలనే నిర్ణయం తీసుకున్నాడు. కమ్మిన్స్ తీసుకున్న ఈ నిరణయానికి కారణం లేకపోలేదు. 2026లో ఇంగ్లాండ్ పై ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ జరగబోతుంది. ఈ మెగా సిరీస్ ను దృష్టిలో పెట్టుకొని రెస్ట్ తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలిపాడు. నవంబర్ 21 నుంచి యాషెస్ స్టార్ట్ అవుతుంది. సొంతగడ్డపై జరగబోయే ఈ టెస్ట్ సిరీస్ ను ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఆస్ట్రేలియా ఉంది. టెస్ట్ కెప్టెన్ గా కమ్మిన్స్ 5 టెస్ట్ మ్యాచ్ లు ఆడాలంటే అతనికి రెస్ట్ కావాల్సి ఉంది.

ప్రస్తుతం కమ్మిన్స్ వెస్టిండీస్ టూర్ లో ఉన్నాడు. ఈ పర్యటనలో భాగంగా మూడో టెస్టు మ్యాచ్ ఆడతాడు. ఇప్పటికే ఆస్ట్రేలియా తొలి రెండు టెస్ట్ మ్యాచ్ లు గెలిచి చివరి టెస్ట్ మిగిలి ఉండగానే సిరీస్ ను 2-0 తేడాతో గెలుచుకుంది. టెస్ట్ సిరీస్ తర్వాత జరగబోయే 5 టీ 20 మ్యాచ్ ల సిరీస్ కు తాను అందుబాటులో ఉండదని కమ్మిన్స్ ఇప్పటికే ప్రకటించాడు. తాజాగా శనివారం (జూలై 12) న సౌతాఫ్రికాతో జరగబోయే వైట్ బాల్ సిరీస్ కు దూరంగా ఉంటానని కన్ఫర్మ్ చేశాడు. సౌతాఫ్రికాతో ఆస్ట్రేలియా మూడు వన్డేలు.. మూడు టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. తాను నెల నుంచి ఆరు వారాల పాటు ఎలాంటి క్రికెట్ ఆడబోనని.. ఈ క్రమంలో తన ఫిట్ నెస్ పై పూర్తి ఫోకస్ పెడతానని కమ్మిన్స్ తెలిపాడు. సమ్మర్ లో సొంతగడ్డపై జరగబోయే యాషెస్ సిరీస్ కు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని చెప్పుకొచ్చాడు. న్యూజిలాండ్, ఇండియాతో జరగబోయే సిరీస్ లకు తాను అందుబాటులో ఉండే అవకాశం ఉందని కంబ్యాక్ పై హింట్ ఇచ్చాడు. ఆస్ట్రేలియా డొమెస్టిక్ క్రికెట్ షెఫీల్డ్ షీల్డ్ టోర్నీ ఆడొచ్చని తెలిపాడు. ఐపీఎల్ టోర్నీ.. ఆ తర్వాత టెస్ట్ ఛాంపియన్ షిప్.. వెస్టిండీస్ తో రెండు మ్యాచ్ ల సిరీస్ తో కమ్మిన్స్ గత నాలుగు నెలలుగా బిజీ క క్రికెట్ ఆడుతున్నాడు.

# సిరీస్‌లో రెండోది.. ఇంగ్లాండ్‌లో నాలుగోది: లార్డ్స్‌లో సెంచరీతో చెలరేగిన రాహుల్



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ పుట్టినిల్లు లార్డ్స్ లో సెంచరీ కొట్టడం ఎవరికైనా ప్రత్యేకమే. ముఖ్యంగా టెస్టుల్లో ఈ ఘనతను అందుకుంటే అంతకంటే గొప్ప విషయం మరొకటి ఉండదు. టీమిండియా వెటరన్ బ్యాటర్ కేఎల్ రాహుల్ లార్డ్స్ లో సెంచరీ చేసి ఆకట్టుకున్నాడు. ఇంగ్లాండ్ తో జరుగుతున్న మూడో టెస్టులో 176 బంతుల్లో రాహుల్ తన సెంచరీ మార్క్ అందుకున్నాడు. కేఎల్ ఇన్నింగ్స్ లో 13 ఫోర్లు ఉన్నాయి. రాహుల్ టెస్ట్ కెరీర్ లో ఇది 10 సెంచరీ కాగా.. ఈ సిరీస్ లో రెండోది. అంతకముందు లీడ్స్ టెస్టు రెండో ఇన్నింగ్స్ లో రాహుల్ సెంచరీ కొట్టాడు.

మూడో రోజు లంచ్ తర్వాత 66 ఓవర్ నాలుగో బంతికి ఆర్చర్ బౌలింగ్ లో సింగిల్ తీసి రాహుల్ ప్రతిష్టాత్మక గ్రౌండ్ లో శతకాన్ని అందుకున్నాడు. ఇంగ్లాండ్ గడ్డపై రాహుల్ టెస్టుల్లో ఇది నాలుగో సెంచరీ కావడం విశేషం. ఈ సిరీస్ లో సూపర్ ఫామ్ లో ఉన్న రాహుల్ లార్డ్స్ టెస్టులో ఒక్కడే పోరాడుతూ టీమిండియాను ముందుకు తీసుకెళ్తున్నాడు. ప్రస్తుతం తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా 5 వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసింది. సెంచరీ తర్వాత రాహుల్ బషీర్ బౌలింగ్ లో స్లిప్ లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో టీమిండియా ఐదో వికెట్ ను కోల్పోయింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 112.3 ఓవర్లలో 387 రన్స్‌కు ఆలౌటైంది. జో రూట్ (104) సెంచరీ పూర్తి చేసుకోగా.. బ్రైడన్ కార్స్ (56), జేమీ స్మిత్ (51) ఫిఫ్టీలతో రాణించారు. బుమ్రా ఐదు వికెట్లు పడగొట్టగా.. సిరాజ్ (2/85) రెండు వికెట్లు తీశాడు.

# ఆ రూల్ ఉంటే కోహ్లీ మరింత రెచ్చిపోయి ఆడేవాడు.. బీసీసీఐపై రైనా అసహనం





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాలో బోర్డర్%-%గావస్కర్ ట్రోఫీలో ఇండియా 1%-%3తో ఓడిన తర్వాత బీసీసీఐ కొన్ని కొత్త రూల్స్ తీసుకొచ్చింది. 45 కంటే ఎక్కువ రోజులు జరిగే టూర్‌లో ఆటగాళ్ల కుటుంబ సభ్యులు 14 రోజులు మాత్రమే వారితో ఉండవచ్చు. షార్ట్ టూర్లలో ప్లేయర్ల భార్యాపిల్లాలు లేదా గర్ల్‌ఫ్రెండ్స్ ఒక్క వారం మాత్రమే ఉండేలా పరిమితి విధించింది. ఈ రూల్ పై కోహ్లీతో సహా దిగ్గజ క్రికెటర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్ సురేష్ రైనా బీసీసీఐ తీసుకొచ్చిన ఫ్యామిలీ రూల్ పై తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. టీమిండియా స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీని రైనా ఉదాహరణగా తీసుకొని తన యూట్యూబ్ ఛానెల్‌లో రణవీర్ అల్లాబాడియాతో మాట్లాడాడు. " విదేశీ పర్యటనలో కుటుంబం ఉండటం చాలా ముఖ్యం. నేను బీసీసీఐ రూల్ ను వ్యతిరేకిస్తున్నాను. కుటుంబని ఖచ్చితంగా అనుమతించాలి. ఫామ్ లో లేని ఆటగాళ్లు తమ ఫామ్‌ను తిరిగి పొందడానికి కుటుంబం సహాయపడుతుంది. కోహ్లీ వాళ్ళ కూతురు స్టాండ్స్ లో నించొని చప్పట్లు కొడుతుంటే ఒకసారి ఊహించుకోండి. కోహ్లీకి ఇది గర్వించే క్షణం. విరాట్ (కోహ్లి) అత్యుత్తమ ఫామ్‌లో లేకుంటే.. అతని కుమార్తెను చూస్తే పరుగుల వరద పారిస్తాడు". అని రైనా చెప్పుకొచ్చాడు.

ఈ సందర్భంగా 2018లో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో చాలా బాగా ఆడిన తన వ్యక్తిగత అనుభవాన్ని కూడా రైనా పంచుకున్నాడు. "కుటుంబంతో కలిసి ఉండాలి. నా భార్య లేకపోతే, నేను 2018లో (దక్షిణాఫ్రికాపై) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలిచి ఉండే వాడిని కాదు". అని రైనా అన్నాడు. ఈ విషయంపై ఆర్‌సీబీ ఇన్నోవేషన్ ల్యాబ్ సమ్మిట్‌లో కోహ్లీ నాలుగు నెలల క్రితం తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. 'కుటుంబం ఎంత ముఖ్యమో చెప్పడం కష్టం. మైదానంలో ఎంతటి ఒత్తిడి ఎదురైనా తిరిగొచ్చి కుటుంబంతో గడిపితే మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఆటలో నిరాశకు గురైనప్పుడు మనకు ఇష్టమైన వారు పక్కనే ఉంటే ఆ బాధ నుంచి కోలుకోవచ్చు. నా వరకు గదిలో ఒంటరిగా కూర్చొని బాధపడటం ఇష్టం లేదు. అందరిలానే సాధారణ జీవితాన్ని కొనసాగించాలనుకుంటాను. ఆడటం నా బాధ్యత, కానీ కుటుంబంతో గడిపే సమయం నా నిజమైన ఆనందం.అందుకే నేనెప్పుడూ కుటుంబంతో గడిపే సమయాన్ని కోల్పోకుండా చూసుకుంటా. నేనే కాదు ఏ ఆటగాడైనా కుటుంబం తమతోనే ఉండాలని అంటాడు. కానీ ఈ విషయం గురించి కొందరు సంబంధం లేని వ్యక్తులు చర్చలు జరపడం చూసి బాధ కలుగుతోంది' అని విరాట్ పేర్కొన్నాడు. ఇక, తన ఫిట్‌నెస్, తీసుకునే డైట్ విషయంలో తల్లిని ఒప్పించడం ఎంతో కష్టమైందని కోహ్లీ చెప్పాడు.



సోనాల్ కుక్రేజా యొక్క కలర్ ఛాయిస్ ఆన్‌లైన్‌లో హృదయాలను గెలుచుకుంది

# అందాల హద్దులు దాటిన కీర్తి ఆ శృతి మించడం లేదు..!



మహానటి ఫేం కీర్తి సురేష్ కెరీర్ ఆరంభం నుంచి స్కిన్ షో కి దూరం గా ఉంటూ వచ్చింది. ముఖ్యంగా సినిమాల్లో అడుగు పెట్టిన కొన్ని సంవత్సరాల పాటు కనీసం నడుము అందాన్ని కూడా చూపించకుండా సినిమాల్లో నటిస్తూ వచ్చింది. కీర్తి సురేష్ కేవలం నటనతో గుర్తింపు దక్కించుకుంటుంది, అందాల ఆరబోత చేయకుండానే ఇంతటి పాపులారిటీని సొంతం చేసుకుంటే ఇక స్కిన్ షో చేస్తే ఏ స్థాయిలో ఈమె స్టార్‌డం దక్కించుకుంటుందో కదా అంటూ చాలా మంది కామెంట్ చేశారు. చాలా మంది చాలా రకాలుగా ప్రయత్నించినా కూడా కీర్తి సురేష్ కెరీర్ ఆరంభంలో స్కిన్ షోకి ఓకే చెప్పలేదు. ఏ ఒక్క సినిమాలో కనీసం చిన్న రొమాంటిక్ సీన్స్‌లో కూడా ఈమె నటించలేదు. స్కిన్ షోకి, రొమాంటిక్ సీన్స్‌కి దూరంగా ఉండటం వల్ల టాలీవుడ్‌లో ఆఫర్లు తగ్గాయి, కోలీవుడ్‌లోనూ ఈమెకు స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కడం లేదు. దాంతో మెల్ల మెల్లగా తాను కూడా రూట్ మారాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అందుకే స్కిన్ షో కి ఈ అమ్మడు రెడీ అయింది. ఆ మధ్య మహేష్ బాబు హీరోగా వచ్చిన సర్కారు వారి పాట సినిమాలో ఒక మోస్తరు స్కిన్ షో చేసింది. అంతే కాకుండా ఆ సినిమాలో కాస్త మహేష్ బాబుతో రొమాంటిక్ యాంగిల్ ఉన్న పాత్రలో కనిపించింది. కీర్తి సురేష్‌ను ఆ సినిమాలో చూసి చాలా మంది షాక్ అయ్యారు. ఇక బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన బాబీ జాన్ సినిమాతో మరో మెట్టు ఎక్కింది. రొమాంటిక్ సీన్స్, స్కిన్ షోకి ఈ అమ్మడు దాదాపుగా ఓకే చెప్పినట్లే అని దాంతో క్లారిటీ ఇచ్చింది.సౌత్ ఇండియాలోనే కాకుండా ఎక్కడైనా సినిమాల్లో హీరోయిన్స్ అలరించాలంటే ఖచ్చితంగా స్కిన్ షో చేయాల్సిందే, స్టార్ డం దక్కాలంటే రొమాంటిక్ సీన్స్ చేయాల్సిందే. ఈ మధ్య కాలంలో స్టార్ హీరోల సినిమాల్లో లిప్ లాక్ సీన్స్ కామన్ అయ్యాయి. అందుకే చాలా మంది హీరోయిన్స్ లిప్ లాక్ సీన్స్‌కు ఇష్టం లేకున్నా ఓకే చెబుతున్నారు. ఆఫర్లు రావాలంటే కొన్ని విషయాల్లో చూసి చూడనట్లు ఉండాలని, అన్నింటికి ఓకే చెప్పాలని కొందరు హీరోయిన్స్ అంటూ ఉంటారు. అలా ఉంటేనే ఇండస్ట్రీలో ముఖ్యంగా కమర్షియల్ సినిమాల్లో నటించే అవకాశాలు వస్తాయని అంటారు. కీర్తి మాత్రం అందంగా కనిపించే విషయంలో హద్దులు దాటింది కానీ ముద్దు విషయంలో మాత్రం శృతి మించను అంటోంది.ఒక మోస్తరు వరకు స్కిన్ షో చేయడానికి ఈ అమ్మడు రెడీ అంటోంది. ఇప్పటి వరకు చేసిన దానితో పోల్చితే కీర్తి సురేష్‌ను ఇంకాస్త ఎక్కువగానే స్కిన్ షో లో చూసే అవకాశాలు ఉన్నాయి. కానీ రొమాంటిక్ సీన్స్ ముఖ్యంగా లిప్ లాక్ సీన్స్‌లో ఆమెను చూసే అవకాశం లేదని అంటున్నారు. పెళ్లి తర్వాత సహజంగా హీరోయిన్స్ స్కిన్ షో కి దూరంగా ఉంటారు. కానీ కీర్తి సురేష్ ఇన్నాళ్లు స్కిన్ షో చేయకుడా ఉండి, పెళ్లి అయిన తర్వాత ఇప్పుడు స్కిన్ షోకు ఓకే చెప్పడం విడ్డూరంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కీర్తి సురేష్ ముందు ముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి. త్వరలో ఈమె తెలుగులో విజయ్ దేవరకొండతో సినిమాను చేసే అవకాశాలు ఉన్నాయి. ఆ విషయమై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరో వైపు తమిళ్, హిందీలోనూ ఈమె ప్రాజెక్ట్‌లు చేస్తూనే ఉంది.



గ్రేస్ మెట్స్ బోల్డ్‌నెస్: దేవియాని శర్మ యొక్క అద్భుతమైన చీర లుక్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com